జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏడ్యూకేషన్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | శుక్రవారం 6 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 43 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,
విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పూర్ణిమాంత – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 8న ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మంత్రులు సవిత, సంధ్యారాణి
హాజరుకానున్న సీఎం చంద్రబాబు
మహిళల ఉపాధి కల్పనే లక్ష్యం 36 ఎంవోయూలు
డ్వాక్రా సంఘాలకు చెక్ ల పంపిణీ
మహిళా లబ్ధిదారులకు వాహనాల అందజేత



**అమరావతి**

ఈ నెల 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రులు ఎస్.సవిత, గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. అమరావతిలోని పేరెడ్స్ గ్రౌండ్ లో జరగనున్న ఈ వేడుకల సందర్భంగా మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా 36 ఎంవోయూలు చేసుకోనున్నట్లు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సెర్ప్, చేనేత, జౌళి శాఖ, సీఆర్డీయే, గుంటూరు జిల్లా అధికారులతో మంత్రులు సవిత, - మిగతా3లో



### శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం

- సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు
- యుద్ధాలకు ముగింపు పలకాలి
- సైనిక చర్యలతో సమస్యలకు పరిష్కారం రాదన్న ప్రధాని
- ఫిన్లాండ్‌తో డిజిటల్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం

### జనాభా తగ్గితే నియోజకవర్గాల పునర్విభజనలో

# దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

- జనాభా నియంత్రణ కాదు.. ఇప్పుడు నిర్వహణే ముఖ్యం: అసెంబ్లీలో చంద్రబాబు
- ఒకరు వద్దు.. ముగ్గురు ముద్దు.. మారిన పరిస్థితులకు తగ్గట్టు కొత్త నినాదం
- రాష్ట్రంలో ఫెర్టిలిటీ రేటు 1.5కి పడిపోవడం భవిష్యత్తుకు ప్రమాదకరమని వెల్లడి
- ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం' అందిస్తామని ప్రకటన
- తెలుగు జాతి శక్తిమంతంగా ఉండాలంటే జనాభా 5 కోట్లకు తగ్గకూడదని ఉద్ఘాటన



**అమరావతి**

గతంలో జనాభా పెరిగితే ఏమవుతుందో అని ఆందోళన చెందాను. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల రీత్యా విధానాలు మార్చుకున్నాం... అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి అసెంబ్లీ వేదికగా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ ప్రకటనపై జరిగిన చర్చలో సీఎం సుదీర్ఘంగా ప్రసంగించారు. ఒకప్పుడు జనాభా నియంత్రణే పరమావధిగా భావించిన తాము, నేడు జనాభా నిర్వహణ (పాపులేషన్ మేనేజ్ మెంట్) వైపు ఎందుకు అడుగులు వేయాల్సి వచ్చిందో సవివరంగా తెలియజేశారు. - మిగతా3లో

### ఏపీలో జననాల రేటు దారుణంగా పడిపోతోంది

- కుటుంబ నియంత్రణ నుంచి పాపులేషన్ మేనేజ్‌మెంట్ వైపు ఏపీ అడుగులు
- 2047 నాటికి రాష్ట్ర జనాభాలో 23 శాతం వృద్ధులే ఉండే ప్రమాదం
- పిల్లలు లేని వారికి ఐవీఎఫ్ ద్వారా ప్రభుత్వమే సాయం

## బీహార్‌లో బీజేపీకా బాస్?

బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న కారణంగా బీజేపీ నుంచి ముఖ్యమంత్రి స్థానం దక్కించుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం
రాజ్యసభకు నితీష్.. ఇక బీహార్ సీఎం రేసులో ఇద్దరు?
బీహార్ కొత్త సీఎంగా సామ్రాట్ చౌదరి బాధ్యతలు చేపట్టవచ్చు
సీఎం రేసు కోసం నిత్యానంద్ రాయ్ కూడా పోటీలో ఉన్నారు





### రాజ్యసభ అభ్యర్థిగా బిహార్ సీఎం నితీశ్ కుమార్ నామినేషన్

- ఇక పెద్దల సభకు వెళ్లనున్న బిహార్ సీఎం నితీశ్
- రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



### ఎలాంటి సమయంలోనైనా చమురు సరఫరా చేయడానికి మేం సిద్ధం

- అంతర్జాతీయ పరిస్థితులు ఎలా ఉన్నా భారత్‌కు ఆయిల్ ఇచ్చేందుకు సిద్ధమన్న రష్యా రాయబారి



### ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతికి భారత్ సంతాపం

- ఐదు రోజుల క్రితం ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడిలో ఖమేనీ మృతి
- ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయానికి విదేశాంగ కార్యదర్శి

## రీ లొకేషన్ కోసం
# ప్రత్యేక పాలసీ

- 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం ఆవేదన కలిగిస్తోంది'
- ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్న పవన్
- కొట్టేసిన చెట్లను మళ్లీ తిరిగి నాటేలా పాలసీని రూపొందిస్తామన్న పవన్ కల్యాణ్
- సామాజిక బాధ్యత కింద పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడతామని హామీ



**అమరావతి**

రాష్ట్రంలో 3 వేల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించడంతో పాటు దాని పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.15,485 కోట్లు, గ్రామీణాభివృద్ధిశాఖ రూ.11,217 కోట్లు, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలకు రూ.713 కోట్లు బడ్జెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేశ్ మాట్లాడారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీశాఖల్లో పవన్ కల్యాణ్ తీసుకొచ్చిన మార్పులు, జరుగుతున్న అభివృద్ధి గురించి వారి వివరించారు. కొన్ని సూచనలు చేశారు. ఆ తర్వాత రోడ్ల విస్తరణ సమయంలో - మిగతా3లో



### కల్తీ పాపం వైఎస్సార్సీపీదే

ఆందోళనల మధ్యే మండలిలో నెయ్యిపై ప్రకటన
వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళనల మధ్యే మండలిలో కల్తీ నెయ్యిపై ప్రకటన
నివేదికల్నీ నెయ్యిలో కల్తీ జరిగినట్లు చెబుతున్నాయని వెల్లడి
వారి ఐదేళ్ల పాపాలే శాపాలై 11 సీట్లకు పరిమితమైందని మండిపాటు

### భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు



- ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చారు
- భారత్ పొరుగుదేశాలకు పశ్చిమాసియా ఉద్రిక్తతలు
- అయినా మోదీ మౌనమే వహిస్తారా? : రాహుల్ గాంధీ

## ఒకట్రెండు రోజుల్లో లొంగిపోనున్న మావోయిస్టులు

ఒకట్రెండు రోజుల్లో పెద్ద సంఖ్యలో లొంగిపోనున్న సాయుధ మావోయిస్టులు
రాష్ట్ర చరిత్రలోనే అతి పెద్ద లొంగుబాటు కానుందని సమాచారం
100 మందికి పైగా మావోయిస్టులు జనజీవనస్రవంతిలో కలిసే అవకాశం



# కల్తీ పాపం వైఎస్సార్సీపీదే

తిరుమల లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ జరిగినట్లు నివేదికలన్నీ చెబుతున్నా వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళన మధ్యే కల్తీ నెయ్యిపై శాసనమండలిలో మంత్రి ప్రకటన చేశారు. అనంతరం చర్చ ముగిసినట్లు ప్రకటించిన ఛైర్మన్ సభను రేపటికి వాయిదా వేశారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యిపై శాసనమండలిలో వాడీవేడీ చర్చ తర్వాత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటన చేశారు. హిందూ మత విధ్వంసమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలన సాగిందని మంత్రి ధ్వజమెత్తారు. నెయ్యి కల్తీకి పాల్పడిన నాటి పాలకులు ఆ విషయాలను బయటపెట్టే నివేదికలను తొక్కిపెట్టారని ఆరోపించారు. సీబీఐ నేతృత్వంలో సుప్రీంకోర్టు నియమించిన సిట్ కల్తీ విషయాన్ని నిర్ధారిస్తే కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. వారు ఐదేళ్లు చేసిన పాపాలే శాపాలై 11 సీట్లకు పరిమితమైనా ఆ పార్టీ తీరు మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తిరుమల పవిత్రతను దెబ్బతీసింది జగనే**

మండలి చైర్మన్?ను అవమానిస్తున్నారంటూ సభలో వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళనకు దిగారు. ఈ సందర్భంలో మాట్లాడిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తాను క్రిష్టినన్ కాదు హిందువుని అంగీకరించినందుకు మండలి ఛైర్మన్?పై సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టి దుష్ప్రచారం చేస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఛైర్మన్?ను అవమన పరిచేలా విపరీతంగా ట్రోలింగ్ చేస్తూ కించపరుస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో తనపై ప్రచారంపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తానని కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరతానని ఛైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అచ్చెన్నాయుడు వైఎస్ జగన్ నూటికి వెయ్యి శాతం క్రిష్టియన్ అని తాను మాట్లాడి 24 గంటలైనా ఇంకా ఎందుకు క్రిష్టియన్ కాదని చెప్పలేదని ప్రశ్నించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసింది వైఎస్ జగనే అని ధ్వజమెత్తారు. వాస్తవాలు హిందూ సమాజానికి తెలుస్తాయని సంబంధం లేని అంశాలపై సభలో గొడవ చేస్తున్నారని దుయ్యబట్టారు. 2 బిల్లులకు మండలి ఆమోదం: కళంకిత ఆరోపణలు ఎదుర్కొంటున్న టీటీడీ బోర్డు చైర్మన్?ను తొలగించాలని శాసన మండలిలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. సభ ప్రారంభం కాగానే ఈ అంశంపై చర్చించాలని వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, భరత్ వాయిదా తీర్మానం ఇచ్చారు. ఆ వాయిదా తీర్మానాలను మండలి ఛైర్మన్ తిరస్కరించారు. శాసనసభలో ఆమోదం పొందిన 2 బిల్లులకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ అగ్నిమాపక సేవల సవరణ బిల్లు 2026కు మండలి ఆమోదించింది. ఏపీ జన విశ్వాస్ సవరణ బిల్లు 2026కు మండలి ఆమోద ముద్ర వేసింది.

# రీ లొకేషన్ కోసం ప్రత్యేక పాలసీ

-మొదటిపేజీ తరువాయి

అడ్డంగా ఉన్నాయంటూ వందేళ్లకు పైబడిన చెట్లను కొట్టేయడం ఆవేదన కలిగిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా ప్రస్తావించారు. వృక్షాలను కొట్టేయకుండా వేరే దగ్గర వాటిని మళ్లీ నాటితే చిగురిస్తాయని ఈ విధంగా తన నియోజకవర్గంలో చేశామని తన అనుభవాన్ని పంచుకున్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రహదారుల విస్తరణ కోసం వందేళ్లకు పైగా వయసున్న వృక్షాలు తొలగించాల్సి రావటం తనను బాధిస్తుందన్నారు. అందుకే వాటిని సురక్షితంగా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రత్యేక పాలసీ తీసుకు రానున్నట్లు వెల్లడించారు. వందల ఏళ్ల వయసున్న చెట్లను తొలగించడం నాకు కూడా చాలా బాధగా అనిపిస్తుంది. రోడ్డు పునరుద్ధరణలో అటువంటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపడతాం. గౌరవ సభ్యులు ప్రస్తావించిన జిల్లా పరిషత్?ల ఏర్పాటు వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేస్తాం. అలాగే మొక్కలకు జియో టాగ్?లు పెట్టే ఏర్పాటు చేస్తున్నాం. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ దిశగా తీసుకునే చర్యల గురించి పూర్తి వివరాలు మీకు తెలియజేస్తాం.? వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి: నెలరోజుల్లోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుంద న్నారు. స్థానిక ఎన్నికల లోపే కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైన కూడా దృష్టి పెడతామని అన్నారు. జియో ట్యాగింగ్ ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్? కల్యాణ్? చెప్పారు.

# ఒకట్రెండు రోజుల్లో లొంగిపోనున్న మావోయిస్టులు

సాయుధ మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఒకట్రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు లొంగిపోనున్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇది అతి పెద్ద లొంగుబాటు కానుందని సమాచారం. 100 మందికి పైగా మావోయిస్టులు జనజీవనస్రవంతిలో కలవనుండగా వారిలో పీఎల్?జీఏ కేడర్‌తో పాటు అగ్రనేతల అంగరక్షకులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.దాదాపు వంద మందికి పైగా సాయుధులు పోలీసులు సమక్షంలో జనజీవన స్రవంతిలో కలవడంతో పాటు 60కి పైగా ఆయుధాలను అప్పగించనున్నట్లు సమాచారం. 2002లో ఉమ్మడి రాష్ట్రంలో జనశక్తి కరీంనగర్ జిల్లా కార్యదర్శి రణధీర్ నేతృత్వంలో 46 మంది నక్సలైట్లు లొంగిపోవడమే ఇప్పటివరకు ఉన్న రికార్డు. గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పదుల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయినా వారంతా మిలిటెంట్లు, సానుభూతిపరులు మాత్రమే ప్రస్తుతం లొంగిపోనున్నది. మావోయిస్టు పార్టీలో కీలకమైన మిలిటరీ శిక్షణ పొందిన పీఎల్?జీఏ కేడరే కావడంతో ప్రాధాన్యం సంతరించుకొంది.



ఇటీవలే మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీతో పాటు అగ్రనేతలు మల్లా రాజిరెడ్డి ఎలియాస్ సంగ్రామ్, బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్, నూనె నర్సింహారెడ్డి ఎలియాస్ గంగన్నల లొంగుబాటు ద్వారా మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణలో పట్టు నిరూపించుకున్న తెలంగాణ పోలీసులు తాజాగా జరగనున్న లొంగుబాటుతో తమదైన ముద్రను సొంతం చేసుకోనున్నారు. లొంగిపోనున్న సాయుధ మావోయిస్టుల్లో పై నలుగురు అగ్రనేతలకు అంగరక్షకులుగా వ్యవహరించిన సాయుధులతో పాటు కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కేడర్ ఉన్నారు. తెలంగాణ, చత్తీస్‌గఢ్ రాష్ట్ర కమిటీ సౌత్‌బస్తర్ కమిటీలకు నేతృత్వం వహించిన వారూ ఉన్నారు. వీరిలో సింహభాగం చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారే ఉన్నారు.

ఆపరేషన్ కగార్ ఉద్ధృతమైన నేపథ్యంలో 2024 ఆగస్టులో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు గణపతి, బస్వరాజ్, దేవీ సహా అందుబాటులో ఉన్న కేంద్రకమిటీ సభ్యులు సమావేశమై కీలక తీర్మానం చేసుకున్నారు. చత్తీస్‌గఢ్ అడవుల్లో ఉన్న మావోయిస్టు కేడర్ అర్బన్ షెల్టర్లకు వెళ్లి తలదాచుకోవాలని నిర్ణయించుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధించిన 2026 మార్చి 31 డెడ్లైన్ గడువు ముగిసిన తర్వాత దండకారణ్యానికి తిరిగి వచ్చి తదుపరి కార్యాచరణపై సమీక్షించుకోవాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు మావోయిస్టులు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి తలదాచుకున్నారు. అనంతర పరిణామాల్లో అక్కడి పోలీసులు వారిని అరెస్ట్ చేశారు.

మరోవైపు తెలంగాణాలోని ములుగు, ఆసిఫాబాద్ అడవుల్లోనూ పలువురు మావోయిస్టులు రోజుల తరబడి మకాం వేశారు. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల క్రితం ఆసిఫాబాద్ అడవుల్లో 20మందికి పైగా మావోయిస్టుల కదలికలు గుర్తించిన నిఘావర్గాలు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. గ్రేహౌండ్స్ దళాలతో కలిసి కూంబింగ్ చేసిన క్రమంలో.. మావోయిస్టుల ఆచూకీ లభించడంతో గంటలపాటు సంప్రదింపులు జరిపిన అనంతరం వారిని లొంగిపోయేలా చేశారు. తాజాగా వారి లొంగుబాటు చూపించనున్నట్లు తెలిసింది.

జనజీవన స్రవంతిలో 591 మంది మావోయిస్టులు : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. రాష్ట్రంలో ఈమధ్య అజ్ఞాతాన్ని వీడి బయటకు వచ్చిన మావోయిస్టు నాయకుల విషయం కూడా చర్చకు వచ్చింది. మిగిలిన మావోయిస్టు నాయకుల లొంగుబాటు, వారి పునరావాసం సంబంధించిన విషయాలను సీఎం ఈ సమావేశంలో వివరించారు. రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో గణనీయమైన మార్పులు వచ్చాయని మొత్తం 591 మంది మావోయిస్టులు తెలంగాణ రాష్ట్రంలో ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిసిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కాలంలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా సాధారణ జీవితం గడిపేందుకు ముందుకు రావడం శుభపరిణామమని, వీరందరికీ ప్రభుత్వం తరపున కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. వెనుకబడిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు కేంద్రం అందించే మద్దతు గురించి కూడా చర్చించారు.

# తమిళనాడుపై రోజా ఫోకస్

**తిరుపతి :** ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా గుర్తింపు పొందిన రోజా ఇప్పుడు తమిళంపై ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తున్నారు. ముఖ్యంగా అక్కడి డీఎంకే అధినేత స్టాలిన్ పుట్టినరోజు వేడుకలకు హాజరై సందడి చేశారు రోజా. డీఎంకేకు మద్దతుగా తన గళం వినిపించారు. సమాజంలో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న స్టాలిన్ సర్కార్ ను మరోసారి ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారుస్టాలిన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను రోజా ఆకాశానికెత్తారు. ముఖ్యంగా తమిళనాడులో మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రతినెలా వారి ఖాతాల్లో నేరుగా వెయ్యి రూపాయలు జమ చేయడం వంటి పథకాలు మహిళా సాధికారతకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఇదే తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీలో మహిళలకు నేరుగా నగదు అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు.తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని రోజా వ్యాఖ్యానించారు. ఇటీవల మహిళల ఖాతాల్లో ఒకేసారి ఐదు వేల రూపాయలు జమ చేయడంతో విపక్ష నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని తాను పూర్తిస్థాయిలో సమర్థిస్తున్నానని, దీనివల్ల కూలి పనులకు వెళ్లే పేద మహిళలకు, విద్యార్థులకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇంతటి గొప్ప మనసున్న నాయకుడిని తమిళ ప్రజలు భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించుకోవాలని, సంక్షేమ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధికి ప్రతిఫలంగా స్టాలిన్‌కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒకవైపు ఏపీ రాజకీయాల్లో చురుగ్గా



ఉంటూనే, తమిళ గడ్డపై డీఎంకే తరపున రోజా గళం విప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.యస్సార్ కాంగ్రెస్ పార్టీ తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా నిలవాలని చూస్తోంది. ఎందుకంటే తమిళనాడులో తెలుగు ప్రజలు అధికం. ఆపై రాయలసీమకు దగ్గరగా ఉంటుంది తమిళనాడు. ఈ క్రమంలో మరికొద్ది రోజుల్లో జరిగే ఎన్నికల్లో స్టాలిన్ పార్టీ గెలవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా కోరుకుంటుంది. కరుణానిధి ఉండే సమయంలో చంద్రబాబుతో ఆయనకు మంచి సంబంధాలు ఉండేవి. స్టాలిన్ విషయానికి వస్తే చంద్రబాబుతో మంచి సంబంధాలే కానీ.. కేంద్రంలో బిజెపితో టిడిపి ఉండడంతో స్టాలిన్ స్నేహానికి అడ్డంకిగా మారింది. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డితో మంచి సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు స్టాలిన్. ఈ నేపథ్యంలో తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం.బలం పెంచుకోవాలనుకుంటున్న బిజెపి.. తమిళనాడులో బలం పెంచుకోవాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు షేర్ పెరిగింది ఆ పార్టీకి. సీట్ల పరంగా ఒక్కటి కూడా రాకపోయినా ఓట్ల పరంగా మాత్రం మెరుగుపడింది. అందుకే ఈసారి మిత్రులతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఎట్టి పరిస్థితుల్లో అధికార పార్టీకి ధీటుగా నిలబడాలని చూస్తోంది. ఏ అవకాశాన్ని జారవిడుచుకోవడం లేదు.. ఇటువంటి పరిస్థితుల్లో ఆచితూచి వ్యవహరిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఏపీలో కూటమిపై విమర్శలు చేస్తుందే తప్ప.. కేంద్ర బిజెపిని పల్లెత్తు మాట అనడం లేదు. అయితే ఇప్పుడు తమిళనాడులో వైసిపి తీసుకున్న స్టాండ్ తో బిజెపి ఎలాంటి చర్యలకు దిగుతుందో చూడాలి. అయితే ఇప్పటివరకు కేంద్ర బిజెపి విషయంలో వైసీపీ సానుకూల నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. లోక్సభ స్పీకర్ ఎంపిక నుంచి పార్లమెంట్లో ప్రవేశపెట్టి పలు బిల్లుల వరకు మద్దతు తెలిపింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అటువంటిది తమిళనాడులో డీఎంకే కూటమికి మద్దతు అంటే సాహసంతో కూడుకున్న పని. అయితే అది రోజా స్వయంగా తీసుకున్న నిర్ణయమా? పార్టీ తీసుకున్న నిర్ణయమా? అన్నది తెలియాల్సి ఉంది. ఒకవేళ రోజా సొంతంగా నిర్ణయం తీసుకుంటే మాత్రం వైసీపీని ఇరకాటంలో పెట్టినట్టే..

## జనాభా తగ్గితే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ (టీఎఫ్ఆర్) ప్రమాదకర స్థాయిలో 1.5కి పడిపోయిందని సీఎం గణాంకాలతో సహా వివరించారు. ఇదే ధోరణి కొనసాగితే దక్షిణాది రాష్ట్రాల్లో నెగెటివ్ గ్రోత్ నమోదవుతుందని, భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) జరిగితే రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకునే జనాభా నిర్వహణ విధానాన్ని తెరపైకి తెచ్చామన్నారు. గతంలో మాల్థూషియన్ థియరీ ప్రకారం జనాభా విపరీతంగా పెరిగితే ప్రకృతి వైపరీత్యాలు, కరవు కాటకాలు వస్తాయనే భయం ఉండేదని, అందుకే ఆనాడు కఠినమైన జనాభా నియంత్రణ చర్యలు చేపట్టామని చంద్రబాబు గుర్తు చేశారు. 96-97 ప్రాంతంలో ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ కోసం 'బ్రేక్ సైలెన్స్' అంటూ ప్రచారాలు నిర్వహించామని, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక విప్లవం, కుటుంబ నియంత్రణ చర్యలతో సామాజికంగా ఎన్నో విజయాలు సాధించామని తెలిపారు. అయితే, నాడు తీసుకున్న ఆ చర్యల ఫలితంగా ఇప్పుడు పరిస్థితి పూర్తిగా తారుమారైందని, ప్రస్తుతం జనాభా తగ్గుదల అనేది కొత్త సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పుడు ఒకరు వద్దు.. ఇద్దరు ఒకే.. ముగ్గురు ముద్దు" అనే కొత్త నినాదాన్ని తీసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని చంద్రబాబు పేర్కొన్నారు. చైనా కేవలం ఒక్క సంతానం విధానంతో ఇప్పుడు వృద్ధాప్య జనాభాతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటోందని ఉదహరించారు. ఈ క్రమంలోనే కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' పథకం వర్తింపజేస్తామని ప్రకటించారు. కుటుంబంలో ఎక్కువ మంది సభ్యులు ఉండేలా, మైక్రో ఫ్యామిలీస్ స్థానంలో ఉమ్మడి కుటుంబాల వ్యవస్థను ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాల్లో మార్పులు చేస్తామన్నారు. పెద్ద కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎక్కువ ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో వస్తున్న మార్పులపైనా సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బాల్య వివాహాలు సమస్యగా ఉండేవని, ఇప్పుడు ఆలస్యంగా వివాహాలు చేసుకోవడం వల్ల సంతానలేమి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. యాంత్రిక జీవనం వల్ల మానసిక ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయని అన్నారు. పేదలు, గిరిజనుల్లో జననాల రేటు బాగానే ఉన్నా, ఆర్థికంగా స్థిరపడిన కుటుంబాల్లో (ఏపీఎల్) పిల్లలను కనడం తగ్గిపోయిందని విశ్లేషించారు. ప్రపంచంలో మహిళలకు అత్యంత గౌరవం ఇచ్చే దేశం భారతదేనని, ఎన్డీయే హయాంలోనే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయని గుర్తు చేశారు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి ఆర్థికంగా ఆదుకున్నారని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ దూరదృష్టితో ఈ పాపులేషన్ పాలసీని తీసుకువస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగు జాతి శక్తిమంతంగా నిలవాలంటే ఏపీ జనాభా 5 కోట్లకు తగ్గకుండా నిర్వహించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రాబోయే 30-40 ఏళ్లలో సమాజంలో సుస్థిరత, సంపద సృష్టి జరగాలంటే ఇప్పుడే సరైన పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ పాలసీపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి, అవసరమైన మార్పులతో పకడ్బందీగా అమలు చేస్తామని, ఈ చారిత్రక సంకల్పానికి ప్రజలందరూ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

## ఏపీలో జననాల రేటు దారుణంగా పడిపోతోంది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అత్యంత కీలకమైన 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' (జనాభా నిర్వహణ) విధానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ శాసనసభలో కీలక ప్రకటన చేశారు. దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఫ్యామిలీ ప్లానింగ్' విధానం నుంచి ఇకపై 'పాపులేషన్ కేర్' వైపు దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సిద్ధం చేసిన ముసాయిదా పాలసీని సభలో ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో జననాల రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేట్ - టీఎఫ్ఆర్) ఆందోళనకరంగా పడిపోతోందని ముఖ్యమంత్రి గణాంకాలతో సహా వివరించారు. 1993లో 3.0గా ఉన్న ఫెర్టిలిటీ రేటు ప్రస్తుతం 1.5కు పడిపోయిందని తెలిపారు. జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ వంటి దేశాల్లో ఏర్పడిన క్లిష్ట పరిస్థితులే ఇప్పుడు ఏపీలోనూ కనిపిస్తున్నాయన్నారు. జననాల రేటు ఇలాగే వేగంగా తగ్గిపోతే భవిష్యత్తులో పనిచేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయి, ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇద్దరు పిల్లల కంటే తక్కువ ఉన్నవారికి రాజకీయ ప్రాతినిధ్యం దక్కదేమో అని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇప్పుడు జోక్యం చేసుకోకపోతే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రస్తుత గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని, ఈ ధోరణి ఇలాగే కొనసాగితే 2047 నాటికి మన జనాభాలో 23 శాతం మంది వృద్ధులే ఉంటారని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం 'ఐదు అంచెల లైఫ్ సైకిల్' విధానాన్ని తెరపైకి తెచ్చినట్లు వెల్లడించారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని అనే ఐదు పిల్లర్ల ద్వారా మహిళ గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మహిళల లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగా ఉందని, దీనిని 59 శాతానికి పెంచగలిగితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతానికి చేరుతుందని అంచనా వేశారు. సంతానోత్పత్తి సమస్యలతో బాధపడే దంపతులను ఆదుకునేందుకు 'మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నట్లు సీఎం తెలిపారు. ఇందులో భాగంగా పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్) పద్ధతిలో తక్కువ ఖర్చుతో లేదా సబ్సిడీపై ఐవీఎఫ్ సేవలు అందించే ఆలోచనలో ఉన్నామన్నారు. అలాగే అనవసర సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం, ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజ్ గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తీసుకురావడం ఈ పాలసీ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ముసాయిదా పాలసీని ప్రజల ముందు ఉంచుతున్నామని, దీనిపై రాబోయే నెల రోజుల పాటు విస్తృత చర్చ జరగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అందరి అభిప్రాయాలు స్వీకరించిన తర్వాతే దీనికి తుది రూపం ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## 8న ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

-మొదటిపేజీ తరువాయి

సంధ్యారాణి సమావేశం నిర్వహించారు. అమరావతిలోని పేరెడ్స్ గ్రౌండ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ వేడుకలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు



తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబునాయుడు హాజరు కానున్నారన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మేలు కలిగేలా పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టనున్నారన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలు తీర్చిదిద్దే క్రమంలో పలు ఒప్పందాలు చేసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. సీఎం సమక్షంలో 36 ఒప్పందాలు చేసుకోబోతున్నట్లు వెల్లడించారు. డ్వాక్రా మహిళలతో ల్యాప్ టాప్ బ్యాగులు, క్యారీ బ్యాగులు, రెడీ మేడ్ దుస్తుల తయారీకి శిక్షణివ్వడదానికి సెర్ప్ తో ఆప్కో ఒప్పందం చేసుకోనున్నట్లు తెలిపారు. సీఎం చేతుల మీదుగా నాలుగు ఎన్ఆర్ఎల్ఎం క్లస్టర్లను ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఎమ్మిగనూరు (కర్నూలు), చీరాల(బాపట్ల), రాజాం(విజయనగరం), పొందూరు(శ్రీకాకుళం)లో ఈ క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. మహిళా దినోత్స వేడుకల సందర్భంగా 23 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా డ్వాకా మహిళా సంఘాలకు రుణాలఅందజేయనున్నామన్నారు. మిల్లెట్ కార్ట్ లు 2, ఎగ్ కార్ట్ లు 5, రైతు బజారు వ్యాన్ 1, బొలెరో వాహనాలు రెండు, ఆటోలు 5, ట్రాక్టర్లు 5, ర్యాపిడో ద్విచక్ర వాహనాలు 5 మహిళ లబ్ధిదారులకు సీఎం చంద్రబాబునాయుడు అందజేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు, ఫ్రీ బస్, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలు అమలు చేశామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రధాన ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖా రాణి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్య కుమారి, సీఆర్డీయే అడిషనల్ కమిషనర్ భార్గవ్ తేజ, గుంటూరు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కల్వర్టు కు గొయ్యి,ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం



**దువ్వూరు, మార్చి 05 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి వద్ద ప్రొద్దుటూరు వెళ్లే దారిలో కల్వర్టు కుంగిపోయి గోతి ఏర్పడింది. ప్రమాదం జరగకుండా ఉండెందుకు గుంతను మట్టితో తాత్కాలికంగా పూర్చిన మరల యధావిధిగా గోతి ఏర్పడింది.వీటిని పూర్తిగా తోలగించి నూతన కల్వర్ట్ ఏర్పాటు చేస్తే శాశ్వత పరిష్కారం ఉంటుందని వాహనదారులు కోరుతున్నారు. దాదాపు నెలరోజులు అవుతున్న తూతు మంత్రంగా గుంతలకు మట్టి పోస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చేపట్టలేకపోతున్నారు. నిత్యం ప్రొద్దుటూరు టు హైదరాబాద్ కు, నంద్యాల టు బెంగళూరు, చెన్నై వంటి పెద్ద నగరాలకు ప్రవేట్ ట్రావెల్స్ బస్సులు వెళ్తుంటాయి.కానీ ఎటువంటి ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని వాహన దారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 05) :** వెలగపూడి సచివాలయం నందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను వారి కార్యాలయం నందు గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం గుంతకల్ నియోజకవర్గంలోని మూడు మండలాలకు సంబంధించిన కాలువలు కల్వర్టులకు సంబందించిన వివిధ అంశాలను పవన్ కళ్యాణ్ కళ్యాణ్ దగ్గర ప్రస్తావించి వాటికి సంబంధించిన నిధులను విడుదల చేసి గుంతకల్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కోరినట్లు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు సరస్వతి పూజ



**(పెద్దవడుగూరు జిల్లా ప్రతినిధి మార్చి 5) :**మండల పరిధిలోని దిమ్మగుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులు సరస్వతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు డి మధు కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలంటే విద్యే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని, గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే పరీక్షలను భయపడకుండా ధైర్యంగా రాయాలని, సమయపాలన పాటించాలని, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలను తప్పకుండా పాటించాలని సూచించారు కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## కూనవరం స్ట్రైయిట్ కట్ పునరుద్ధరించాలి

### శాశ్వత పరిష్కారం అవసరమన్న ఎమ్మెల్యే దాట్ల



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన అమలాపురం ముమ్మిడివరం నియోజకవర్గం ల పరిధిలోని కూనవరం మొగ( స్ట్రైట్ కట్ ) పునరుద్ధ రించాలని ముమ్మిడివరం ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు గురువారం అసెంబ్లీలోకోరారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఇచ్చిన అవకాశం మేరకుఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి ఏటా జిల్లా కలెక్టర్ తో చర్చించి మొగను పునరుద్ధరిస్తున్నామని, అయితే మరల ఇది మూసుకుపోతుందని దీనికి శాశ్వత పరిష్కారం లో భాగంగా ఇరువైపులా రివిట్ మెంట్ అవసరమనిదాట్ల ప్రతిపాదించారు. మత్స్యకారులు తమ జీవన ఉపాధి అయిన చేపల వేటనుకోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొగ మూసుకుపోవడం వల్లపద్ర లోకి నీరు రావడంలేదని, దీనికి తోడు కొంతమంది పద్ర భూములు అక్రమ ఆక్వా చెరువులను సాగు చేస్తున్నారనిఎమ్మెల్యే వివరించారు. ముమ్మిడివరం అమలాపురం పరిధిలో ఉన్న ఈ అక్రమ ఆక్వా చెరువులను ధ్వంసం చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఇప్పటికే బాధిత మత్స్యకారులు మొగ విషయమై నిరసన వ్యక్తం చేసిన విషయం కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే దాట్ల వివరించారు.

## ఊరి బడి ని కాపాడుకుందాం

### ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పిద్దాం యుటియఫ్



**మార్చ్ ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి ) :** ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించి ఊరి బడిని కాపాడుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎమ్మిగనూరు మండల (రూరల్ )అధ్యక్షుడు అరేకంటి భాస్కర్ పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు మండల పరిధిలోని సిరాలదొడ్డి గ్రామంలో యుటియఫ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యాకమిటి చైర్మన్ కేశన్న చేతుల మీదుగా యుటియఫ్ వారు రూపొందించిన విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం - ఊరి బడిని కాపాడుకుందాం అనే పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం యుటియఫ్ మండల అధ్యక్షుడు ఏ.భాస్కర్ మాట్లాడుతు గ్రామంలోని బడి వయసు కలిగిన విద్యార్థులందరిని ప్రభుత్వ బడిలో చేర్పించి మన ఊరి బడిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు తమ వంతుగా పాటుపడాలని, నేటి మన ఊరి బడియే రేపటి మెరుగైన సమాజం కోసం ప్రయత్నం చేస్తుందని ,ప్రభుత్వ బడిలో విలువలతో కూడిన విద్యను బోధించడం జరుగుతుందని, పిల్లల యొక్క మానసిక, శారీరక ఆరోగ్యం కోసం ప్రభుత్వ బడి కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం యుటియఫ్ సీనియర్ కార్యకర్త బాబు గ్రామంలో వివిధ కూడళ్ళలో పోస్టర్లు అతికించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం,వెలగని వీధి దీపాలు

### ఇంటి పన్నులు మీద శ్రద్ద, డ్రైనేజి, వీధి దీపాల మీద శ్రద్ధ లేదంటున్నా ప్రజలు

### అధికారులకు పట్టని ప్రజలు వ్యధలు



**దువ్వూరు,మార్చి 05 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండల కేంద్రంలోని దర్గా వీధిలో డ్రైనేజి వ్యవస్థ చాలా అధ్వానంగా మారి వ్యర్థాలు పేరుక పోయి దిగువకు మురుగు పారడం లేదని మురుగు కాల్వల్లో చెత్త చెదారం పేరుకపోయి నీరు ప్రవహించక, దుర్వాసన వేద జల్లుతుంది.వీధి వాసులు దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కొద్దీ రోజుల పోతే మురుగునీరు రోడ్డు పైకి ప్రవహించే అవకాశం వుంది. దోమలు ఉత్పత్తి పెరిగి రోగాల బారిన పడుతున్నామని వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికి కాల్వలు వృద్ధాలతో నిండి అధ్వాన్నంగా తయారైయ్యాయి. గ్రాము పంచాయతీ సిబ్బంది కాలువలను సక్రమంగా శుభ్రం చెయక పోవడంతో వ్యర్థాలు నిండి మురుగునీరు ప్రవహించడంలేదని వీధి ప్రజలు ఆవేధన చెందుతున్నారు.అధికారులు తగు చర్య లు తీసుకొని వ్యర్థాలను తొలగించి మురుకినీరు ప్రవహించేల చూడాలని వీధి ప్రజలు కోరుతున్నారు.అలాగే దర్గా వీధిలో విద్యుత్ దీపాలు వెలగడం లేదంటూ ప్రజలు మండిపడు తున్నారు.మండల కేంద్రంలో లేని చోట్ల, వెలగని చోట్ల విద్యు త్ దీపాలు ఏర్పాటు చేయాలనీ గ్రామ ప్రజలు కోరుతున్నారు.డ్రైనేజి వ్యవస్థ ప్రక్కనే అంగన్వాడీ కేంద్రం, ఉర్దూ పాఠశాల ఉండడం గమనార్హం.

# వెలిగల్లు ప్రాజెక్టు నుండి రైతులకు పంటపొలాలకు కాల్వలు ద్వారా సాగునీరు ఇవ్వాలి

### సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ

### అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్

**రాయచోటి మార్చి 05 ప్రజా జ్యోతి :** వెలిగల్లు ప్రాజెక్టు నుండి రైతులకు సాగునీరు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ కోరారు. గురువారం చిన్న మండ్యం మండలం దిగువ గొట్టి వీడు గ్రామం లో సిపిఐ ( ఎం ఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఐ ( ఎంఎల్)లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాధ. మాట్లాడుతూ దిగువగొట్టి వీడు మాధవరం గొర్లమదీడు ఎగువగొట్టివీడు గోరన్ చెరువు గ్రామాల్లో ఉన్న ప్రతి గుంటకు ప్రతి చెరువుకు వెలిగల్లు ప్రాజెక్టు నుండి కాల్వలు ద్వారా సాగునీటిని నింపి గ్రామాలల్లో ఉన్న ప్రతి రైతును ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ప్రతి రైతు కూడా వెయ్యి నుంచి 13 వందల అడుగుల లోతు వరకు బోరు బావులు వేసినా కూడ నీరు పడడం లేదని ఆయన అన్నారు ప్రతి రైతు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బోరు బావులు వేసుకున్న నీరు పడక అప్పుల ఊబిలో కూరుకుపోతూ ఆత్మహత్యల కు గురవుతున్నారని ఆయన తెలియజేశారు ఈ ప్రాంత గ్రామాల్లో ఉన్న ప్రతి బాగుపడాలంటే ప్రతి రైతు సంతోషంగా ఉండాలంటే సాగునీరు మాత్రమే మార్గం అన్నారు అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లుగా ఈ ప్రాంత రైతుల పరిస్థితి ఉందన్నారు పక్కనే ఉన్న వెలుగుల ప్రాజెక్టు నుండి రైతులకు సాగునీరు అందియక పోవడం చాలా బాధాకరం అన్నారు కాబట్టి ఈ ఐదు గ్రామాల్లో ఉన్న ప్రతి చెరువు కు ప్రతికుంటకు వెలిగల్లు ప్రాజెక్టు నుండి కాల్వవల ద్వారా సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు ముఖ్యంగా మాధవరం దిగువ గొట్టి వీడు గొర్లమదీడు ఎగువగొట్టి వీడు గోరన్ చెర్వు గ్రామాల రైతులు అందరు సాగునీరు వచ్చే వరకు. పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.సీపీఐ(ఎంఎల్ )లిబరేషన్ పార్టీ చేపట్టిన సాగునీరు కోసం పోరాటానికి స్వచ్ఛందంగా కదిలి రావాలని ఆయా గ్రామాల ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు ఈ ఐదు గ్రామాలలో సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి పల్లెలో ప్రతి ఇంటిని కలుస్తాం అని ఆయన అన్నారు రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా సాగునీరు కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి ముందుకు రావాలని పేరుపేరునా ఆయన రైతులను కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు ఎం పెద్దన్న వెంకట చలపతి మాధవరం గ్రామ కార్యదర్శి మల్లికార్జున నాయుడు రాఘవ రైతులు తదితరులు పాల్గొన్నారు.




## రాయదుర్గం భం భం స్వామి ఉరుసు సందర్భంగా భంభం స్వామి వారిని దర్శించుకుని ప్రసాదం పంచిన జెడిఎస్ పావగడ తాలూకా జెడియస్ కన్వీనర్ అకలప్ప నాయుడు




**మార్చి 5 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** అనంతపురం జిల్లా రాయదుర్గంలో కొలువైనటువంటి శ్రీ శ్రీ శ్రీ సద్గురు బం బం బాబా స్వామి వారి ఉరుసు సందర్భంగా కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా పావగడ తాలూకా జెడిఎస్ పావుగడ తాలూకా కన్వీనర్ చిక్కాహళ్లి హక్కులప్ప నాయుడు మరియు వారి కుటుంబ సభ్యులు శ్రీశ్రీశ్రీ సద్గురు భంభం స్వామి ఉరుసు సందర్భంగా అక్కడికి వెళ్లి స్వామివారిని దర్శించుకుని మరియు దాదాపుగా 1000 మందికి చిక్కహాళ్లీ గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఎజారప్ప మరియు కీర్తిశేషులు వెంకటమ్మ గార్ల జ్ఞాపకార్థం మరియు స్మరించుకుంటూ నాయుడు గారు దాదాపుగా 1000 మందికి ప్రసాదాలు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు భూలక్ష్మి,సంజయ్ నాయుడు,చందు,కేతాన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరు అభివృద్ధి వైపుకు మరో అడుగు ముందుకు

### - తెదేపా పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు



**దువ్వూరు, మార్చి 5 ( ప్రజా జ్యోతి ) :** మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు దువ్వూరు గ్రామంలో అభివృద్ధి వైపు మరో అడుగు ముందుకు పడుతుందని దువ్వూరు తెదేపా పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం పుట్టినప్పటినుంచి హిందూ స్మశాన వాటికకు విద్యుత్ సౌకర్యం లేదని. ఈ సమస్య ను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఎమ్మెల్యే వెంటనే స్పందించి స్మశానానికి, కంప చెట్లు మరియు పిచ్చి మొక్కలను తొలగించి మరియు అవసరమైన విద్యుత్ సౌకర్యము తాగునీరు మరియు స్నానాల కొరకు విద్యుత్ మోటర్ ను మరియు నీళ్ల ట్యాంకును ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారని.ఎమ్మెల్యే ఆదేశాల అనంతరం అధికారులు వెంటనే పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగినది. నేటి నుండి పనులు మొదలుపెట్టి వారం రోజుల్లో పనులు పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మనసున్న మంచోళ్ళు ఈ పోలీసులు




**కుక్కునూరు,ప్రజా జ్యోతి మార్చి 5 :** కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా కుక్కునూరు సిఐ రమేష్ బాబు,ఎస్సై రాజారెడ్డి ఆధ్వర్యంలో కుకునూరు మండలంలోని పెదరాయి గూడెం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఏలూరు ఆశ్రశీ హాస్పిటల్ నుండి వివిధ విభాగాలకు చెందిన నైపుణ్యత కలిగిన డాక్టర్లు మండలంలోని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించినారు.గత కొద్ది రోజుల క్రితం చీరవల్లి లో పెట్టిన వైద్య శిబిరం పోలీసులకు మంచి పేరు తెచ్చింది. ఈ విషయం జిల్లా ఎస్పీ దృష్టిలో ఉండటంతో మరలా ప్రజల కోసం మరో శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఎస్పీ చూసించటంతో పెదరావి గూడెంలో ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో ముఖ్యంగా కంటి పరీక్ష,కీళ్లవ్యాధులు,కిడ్నీ పరీక్ష షుగరు,బీపీ హృదయ సంబంధిత వివిధ రకాలైన వ్యాధులకు చికిత్స చేసినారు.పెదరావి గూడెం చుట్టుపక్కల ఉన్న ఏజెన్సీ గిరిజన గ్రామాల ప్రజలు సుమారు 500 మంది ఈ వైద్య శిబిరానికి హాజరయ్యి వైద్య పరీక్షలు చేయించుకున్నారని ఎస్సై రాజారెడ్డి తెలిపారు.

## శనగల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన నియోజవర్గ ప్రత్యేక అధికారి ఆది శేషారెడ్డి



**దువ్వూరు, మార్చి 5 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండలంలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని నియోజవర్గ ప్రత్యేక అధికారి ఆది శేషారెడ్డి గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని గ్రేడింగ్ తేమశాతము తూకము మరియు అందుబాటులో గల గోదాములు మరియు గోన సంచల గురించి ఆరా తీశారు. అనంతరం రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఓ రైతు మాట్లాడుతూ కచ్చితంగా రైతు వచ్చి వేలిముద్ర వేయవలసి ఉంటుందని అలా స్థానికంగా లేని రైతులు ఇబ్బంది పడతారని కానా ఓటీపీ అవకాశం కల్పిస్తే ఇంకా కొనుగోలు కేంద్రానికి ఎక్కువ మంది రైతులు శనగలు తీసుకొచ్చే అవకాశం ఉందని తెలియజేశారు.ఈ విషయాన్ని పై ఉన్నతాధికారులకు తెలియజేస్తారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి,మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి,ఏపీఓ లక్ష్మీనారాయణ, సెంటర్ ఇన్చార్జ్ డి.సి.ఎం.ఎస్ రామ సుబ్బారెడ్డి,ఏఈవోలు కాంతమ్మ,చరణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ లెవెల్ టెక్ ఫెస్ట్ సాయి నైపుణ్య -2K26 నిర్వహణ





**రాయచోటి మార్చి 05 ప్రజా జ్యోతి :** ఏఅన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ సాయి నైపుణ్య- 2ఖ26 నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ బి దుర్గాప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్, జేఎన్టీయూ అనంతపురం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకటరమణవివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .ఈ సదస్సుకు ఉమ్మడి కడప చిత్తూరు జిల్లాలకు చెందిన అన్నమాచార్య, గౌతమి, ఆదిత్య మరియు ఎం.జీ.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి 93 మంది విద్యార్థులు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుండి 46 మంది, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి 14 మంది, మేనేజ్మెంట్ విభాగం నుండి 43 మంది విద్యార్థులు, విద్యార్థులు హాజరై టెక్నికల్ ప్రచురణలను సమర్పించి, టెక్నికల్ క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు యందు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రొఫెసర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రణాళికబద్దంగా చదవాలని మరియు వివిధ కళాశాలలు నిర్వహించే వర్క్ షాప్స్, సెమినార్, వెబినార్ , టెక్నికల్ క్విజ్ వంటి అంశాల పోటీలలో పాల్గొనాలని తెలియజేశారు. టెక్నికల్ సదస్సు నందు పాల్గొనడం వలన వివిధ టెక్నికల్ అంశాలను ఒకేచోట ప్రదర్శించి, చర్చించడం వలన అనేక అంశాలపై అవగాహన కలుగుతుందని, ఆత్మన్యూనతాభావం తొలగి ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకోవడం జరుగుతుందని వివరించారు . ఈ సదస్సులో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటువంటి టెక్నికల్ ఫెస్ట్ నందు పాల్గొనడం వలన భావ ప్రకటన స్వేచ్ఛ పెంపొందించుకుని తద్వారా వివిధ అంశాలపై అవగాహన పెంచుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించగలరని తెలిపారు . ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించి సేవాగుణం అలవర్చు కోవాలని సమాజాభివృద్ధికి తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కళాశాల విద్యార్థిని విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగంలో ,ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో , అఖిల భారత సర్వీసులు, బ్యాంకింగ్ సంస్థల యందు, వ్యాపార రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని గుర్తుచేశారు. ప్రతి సంవత్సరం అర్హులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ బహుళజాతి సంస్థల యందు వందశాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత 22 సంవత్సరాలనుండి రాయలసీమ రీజియన్లో సాంకేతిక విద్యలో ఎన్నో గోల్డ్ మెడల్స్ మరియు ప్రతిభ అవార్డులను సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుందని తెలియజేశారు .ఈ సింపోసియం నందు పోటీపడి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు వివిధ విభాగాలలో ,ప్రశంసాపత్రాలు, మరియు జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో అతిథులను, కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి సుబహాన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ కరుణాకర్ ,మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కొత్తపల్లి ఇంతియాజ్, సైన్స్ అండ్ హిమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ నాగేంద్ర, మెకానికల్ ఇంజనీరింగ్ అధిపతి పి శ్రావణ్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

### : జాయింట్ కలెక్టర్ & అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్




**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 05) :**అనంతపురము – హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ౘ అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. నగరంలోని అహుడ కార్యాలయంలో గురువారం అనంతపురము – హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా)పై సంబంధిత అధికారులతో అహుడ చైర్మన్ టిసి.వరుణ్, సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డితో కలిసి జాయింట్ కలెక్టర్ ౘ అహుడా వైస్ చైర్మన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ౘ అహుడా వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రతి ఫ్లాట్ కొనుగోలుదారునికి మెరుగైన సేవలను అందించాలన్నారు. అక్రమంగా లేఅవుట్లను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనధికార లేఅవుట్లు మరియు ప్లాట్ల నియంత్రణ పథకం (ూ=ూ-2020) కింద అనధికార లేఅవుట్లు / ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు అవకాశం కల్పించామని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అథరైజ్డ్ లేఅవుట్లలో మూడేళ్ల తరువాత తక్కువ పురోగతి ఉన్న వాటిపై చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ లో జెసి అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంఐజి పేమెంట్లు, రిజిస్ట్రేషన్ లపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కందుకూరు, కునుతూరు లేఅవుట్ లలో పనులు వేగంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అహుడ పిఓ ఇషాక్, ఇంజినీర్ దుష్యంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, జెపీఓ హరీష్ చౌదరి, డీఈ రేవంత్, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

# రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీలో సామాజిక తనిఖీ గ్రామ సభ







**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 5::** రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతి లో సామాజిక తనిఖీ గ్రామ సభ సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి అధ్యక్షతను నిర్వహించన కార్యక్రమనికి హాజరైన ముసరుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-2025 జరిగిన పనులను పరిశీలించియున్నారని దానిని మీ అందరికి చదివినిపించడం జరిగిందని,ముఖ్యంగా రైతులకు అందించే జీడీ మామిడి మొక్కలు విషయం ఫీల్డ్ అసిస్టెంట్లు అగ్రికల్చర్,హార్టికల్చర్ డిపార్ట్మెంట్లు కలిసికట్టుగా ఆ రైతులు వివరాలు సేకరణ చేయాలనీ,అంతే కాకుండా ఉపాధి శ్రామికులకు రెండు పూటలా మొఖ చిత్రల వాళ్ళ వాళ్ళు సొంత వ్యవసాయ పనులకు ఆటంకలు కలుగుతుందని తిని తీసేలా ఉన్నత అధికారులతో మాట్లాడాలని,మా వాళ్ళకి వారం వారం ఉపాధి వేతనాలు వేస్తె బయట పనులకు వెళ్లకుండా ఈ పనులకే వస్తారని వేతనాలు ఆలస్యం వాళ్ళ బయట కూలి పనులకు వెళ్ళలిసి వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్స్ చిట్టీ దొర,గోపాల్,పిసా కార్యదర్శి కొండయ్య,తనిఖీ అబ్బుజ్వర్ అనిల్ కుమార్ (ఎఫ్ డి ఓ),డి ఆర్ పి రంజిత్,మాజీ సర్పంచ్ బాపిరాజు,ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి కామరాజు,టెన్నీకల్ అసిస్టెంట్ వెంకటలక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్స్ శ్రీను,నాగన్న దొర తదితరులు పాలొగొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా క్యాపులు పంపిణీ




**హొళగుంద, మార్చ్ 5, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రంలోని నేతాజీ ఇంగ్లీష్ మీడియం అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు గురువారం పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు ఉచితంగా క్యాపులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ వేసవికాలంలో ఎండ తీవ్రత అధికమవుతున్న దృష్ట్యా విద్యార్థుల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాల యాజమాన్యం వారు పాఠశాలలో విద్యార్థులందరికీ ఉచితంగా క్యాపులను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి ఎంఈఓ – 1 సుధారాణి, ఎం ఈ ఓ – 2 కబీర్ సాబ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతిరోజు ఎండలో తిరిగేటప్పుడు తప్పకుండా క్యాప్ లను ధరించాలని తెలియజేశారు.అదేవిధంగా ఎండాకాలంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీలు,పాఠశాల యాజమాన్యం కే. గోపీనాథ్,బి.మల్లికార్జున,కే.నాగప్ప, వి.కొట్రేష్, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారిని కలిసిన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు మార్చి 5 ప్రజా జ్యోతి :** గురువారం వెలగపూడి సచివాలయం నందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని వారి కార్యాలయం నందు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గం లోని మూడు మండలాలకు సంబంధించిన కాలువలు, కల్వర్టు లకు సంబందించిన వివిధ అంశాల ను పవన్ కళ్యాణ్ దగ్గర ప్రస్తావించి వాటికి సంబంధిం చిన నిధులను విడుదల చేసి గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కోరినట్లు తెలిపారు.

# అక్రమ ఇసుక తవ్వకాలపై విజిలెన్స్ తనిఖీలు

### ర్యాంపు పరిధిలోకి టిప్పర్లు అనుమతి లేదు.

### ఇసుక అక్రమాలపై స్పందించాల్సింది ముందుగా తహశీల్దారే...





**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మార్చి 5 :** మండలంలో అక్రమ ఇసుక రవాణా పై మండల స్థాయి అధికారులు స్పందించక పోయినా జిల్లా స్థాయి అధికారులు స్పందించారు.పి జీ ఆర్ ఎస్ ఫిర్యాదు చేసిన వెంటనే విజిలెన్స్ ఏ.డి వెంకట రత్నం స్పాట్ కు వచ్చారు.ఇబ్రహీం పేట ర్యాంపు ను పరిశీలించారు. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పెట్టలేడేమో..విజిలెన్స్ వచ్చే సమాచారం తో ర్యాంపు లో ఉన్న జేసీబీ కాస్త మాయం అయ్యింది.జేసీబీ మాయం అయినంత మాత్రాన తవ్వకాలు మాత్రం దొంగతనం చేస్తున్నారని చూపెట్టింది.అంతా పరిశీలించిన అధికారులు ఇక్కడ ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని నిర్ధారణకు వచ్చారు.వెంటనే స్థానిక తహశీల్దార్ కు ఫోన్ చేయగా,విఆర్వో ను పంపించారు.సొసైటీ ప్రెసిడెంట్ ను కూడా ర్యాంపు వద్దకు పిలిపించారు.రీచ్ ఇచ్చింది గిరిజనుల జీవనోపాధి కోసమని, జేసీబీ లతో తవ్వమని కాదని ఏ డి రత్నం అన్నారు.ఇసుక తవ్వకాలకు యంత్రాలను వాడొద్దని, ర్యాంపు లోకి టిప్పర్లు అనుమతి లేదని అన్నారు.ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు మాత్రమే ర్యాంపులోకి ట్రాక్టర్ లు వెళ్లాలని,నిబంధనలు పాటించకపోతే సొసైటీ రద్దు చేసి కేసులు నమోదు చేయాల్సివస్తుందని హెచ్చరించారు.తెలంగాణకు వెళ్లుటకు అనుమతి లేదని మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రెవెన్యూ అధికారులచే స్టేట్మెంట్ రాయించుకున్నారు.రీచ్ లోకి లారీలు వెళ్ళకుండా ట్రెంచ్ కొట్టించారు.రెండు రోజుల నుంచి ఇక్కడే ఉండి,పట్టువదలని విక్రమార్కుడులా,పై అధికారుల ఆదేశాలను గౌరవిస్తూ,తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించి వెళ్లారు.నిబద్ధత గల అధికారులు ఉంటే స్పందన ఇలాగే ఉంటుందని విజిలెన్స్ ఏ డీ వెంకట రత్నం ను తన సిబ్బంది ను ప్రజలు ప్రసంచించారు.

## యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ ఆవిష్కరణ



గుంతకల్లు మార్చి 5 ప్రజా జ్యోతి

పట్టణంలోని టౌన్ బాప్టిస్ట్ చర్చ్, మస్తాన్ పేట నందు నూతనంగా యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ క్రైస్తవుల సంక్షేమంకై నిరుపేదలకు చేయూతని చ్చేందుకు సొసైటీ ఆవిష్కరించి నట్లు తెలిపారు. కమిటీ అధ్యక్షులుగా బిషప్ బూదాల గాబ్రియేల్, ఉపాధ్యక్షులుగా అనిల్ బాబు, జనరల్ సెక్రట రీగా రెవరెండ్ గిద్యోన్, జాయిం ట్ సెక్రటరీగా నగేష్ పాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాస్టర్ డేవిడ్, కోశాధికారిగా బ్రదర్ యోహాన్, అసిస్టెంట్ సెక్రటరీగా పాస్టర్ మోసెస్, పాస్టర్ జాషు వా, ఈసీ మెంబర్స్ గా మార్కు, బ్రదర్ అనిల్, కిషోర్ కుమార్, రాజు, గౌరవ సలహా దారులుగా జయరాజ్, కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మరియు పట్టణంలోని క్రైస్తవులు క్రైస్తవ సంఘాల పెద్దలు, దైవజనులు జెట్లీ ప్రభుదాస్, ఇమ్మానియేల్, మోషేన్, తదితరులు పాల్గొన్నారు.

# ఒమ్మంగిగ్రామంలో మురళి రాజు పర్యటన

**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం(మార్చ్ 5)ప్రజా జ్యోతి రిపోర్టర్ :** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో సత్తెమ్మతల్లి అమ్మవారి మహోత్సవాల లో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని అన్నదాన కార్యక్రమానికి 10,000 రూపాయలు విరాళాలు అందజేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ౘ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుౘ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గంట గంగబాబు ,తోలేటి శేఖర్ ముమ్మిడి వీరబాబు ,గంట లచ్చబాబు (బుజ్జి ) సుంకర తమ్మారావు ,గంట చిట్టిబాబు ,శైలు నాగేశ్వరరావు ,నార్లంక చక్రరావు ,నార్లంక వెంకన్నబాబు అర్జంపూడి రాంబాబు కొప్పన సత్తిబాబు గారు,చెవల వెంకన్న ,గంట పండు కోలుమాటి చిన్ని ,షేక్ సత్తిబాబు ఎంపీటీసీ నానిపల్లి చంటి ,కోలా తాతబాబు ,కోలా సూరిబాబు ,దాడి పుత్తయ్య ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేదల సొంతింటి కల సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం

### నిర్మాణంలో ఉన్న గృహాలకు సామాగ్రి పంపిణీ
### పాల్గొన్న కూటమి నాయకులు



**హోళగుంద, మార్చ్ 5, ప్రజా జ్యోతి న్యూస్ –** పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని టిడిపి యువ నాయకులు బోయ రంగన్న, శేషురెడ్డి, దేవన్న,గోవర్ధన్, వీరేష్,బసవరాజు తదితరులు అన్నారు. గురువారం మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న గృహాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు కిటికీలు,వాకిలి,విద్యుత్ సామాగ్రిలను ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ,కూటమి నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందనీ, ఇల్లు లేని ప్రతి పేదవాళ్లకు నూతన గృహాలు కట్టించే బాధ్యత కూడా కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది అని అన్నారు. తమ గృహ నిర్మాణాలకు అవసరమైన సామాగ్రిని అందజేసినందుకు లబ్ధిదారులు కూటమి ప్రభుత్వానికి,ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ లబ్ధిదారులు, కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రసధుని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఉగాది కవితల పోటీలు.

**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి 5.:** పాలకొల్లు లోని రసధుని సాహితీ సంస్థ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఉగాది కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు రసధుని సాహితీ సంస్థ అధ్యక్షులు కొట్టి భాస్కరరావు ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకట రత్నం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉగాది కవితల పోటీలలో పాల్గొనదలిచినవారు కేవలం ఉగాది గురించే రాయనవసరం లేదని ఏ సామాజిక అంశం మీదయినా రాయవచ్చుననిఎ 4 సైజు తెల్ల కాగితం పై ఒక పక్కనే రాయాలని కవిత 25 నుంచి 30 లైన్లకు మించరాదని సుదీర్ఘ కవితలు పరిగణలోకి తీసుకోబడవని వారు తెలిపారు. పోటీలకు కవితలు పంపేవారు ఇతర పత్రికలకు, పోటీలకు పంపించగా పరిశీలనలో ఉన్నటువంటి కవితలు పంపరాదని ఆ మేరకు హామీపత్రం జత చేయాలని కవిత పేపర్ పై కవి పేరు, ఇతర వివరాలు ఉండకూడదని ఆ వివరాలతో పాటు కవితా శీర్షిక కూడా తప్పనిసరిగాహామీపత్రంలోపొందుపరచాలని వారు పేర్కొన్నారు. పోటీలలో ఎంపికయిన కవితలలో ప్రథమ బహుమతి రూ.1500/-లు, ద్వితీయ బహుమతి రూ.1000/-లు, తృతీయ బహుమతి రూ.500/-లు. విజేతలు మార్చి 19 న పాలకొల్లులో జరిగే ఉగాది వేడుకలలో అందచేయబడతాయన్నారు. విజేతలు స్వయంగా హాజరై బహుమతి తీసుకోవాలని,లేనిచో వారి ఎంపిక రద్దు చేయబడుతుందని,తుది నిర్ణయం రసధుని కార్యవర్గానిదేనని ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదని వారు తెలిపారు. పోటీలకు పంపించే కవితలను కొట్టి భాస్కరరావు, అధ్యక్షులు రసధుని17గూ-5-5,మఠంవీధి, పాలకొల్లు 534260 ప గో జిల్లా ఆం.ప్ర సెల్: 80197 47136. అనే చిరునామా కు మార్చి 16 లోగా తపాలా లేక కొరియర్ లో మాత్రమే పంపించాలని వారు కోరారు.

# సమాజ భాగస్వామ్యం తోనే మలేరియా జ్వరాల నియంత్రణ సాధ్యం

### సబ్ యూనిట్ అధికారి జయరామయ్య



**రామాపురం ప్రజా జ్యోతి మార్చి 05 :** సమాజ భాగస్వామ్యం తోనే దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు మలేరియా, పైలేరియా, డెంగీ, చికెన్గున్య,మెదడువాపు జ్వరాలను నియంత్రణ మరియు వ్యాప్తి ని అరికట్టవచ్చు అని సబ్ యూనిట్ అధికారి జయరామయ్య అన్నారు. జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశాల మేరకు రామాపురం మండలం లోని గ్రామం నల్లగుట్టపల్లి బీసీ కాలనీ కస్తూర్బా మోడల్ స్కూల్ నందు స్ప్రేయింగ్ చేయించడం అయినది. స్థానిక పి హెచ్ సి సిబ్బంది తో కలసి డాక్టర్ ఆధ్వర్యంలో ఇంటింటి లార్వా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరామయ్య మాట్లాడుతూ ఈ ఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదం. తీవ్ర జ్వరం,చలి,తలనొప్పి,నీరసం,వాంతులు,వికారం, కనుగుండ్ల పక్కకు తిప్పలేకపోవడం,శరీరం పై దద్దులు,రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయి. వ్యాధి లక్షణాలు ను బట్టి రక్తపరీక్షలు చేయించుకుని,సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండదు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి గారు వినోద్ కుమార్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేఖా నాయక్ హెల్త్ సూపర్ సుబ్బయ్య నాగాంజనమ్మ ఆరోగ్య కార్యకర్త శ్రావణి ఎం ఎల్ హెచ్ పి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసుల ఫ్లాష్ మాబ్ కార్యక్రమం












### -- మహిళా భద్రతపై అవగాహన

**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 05) :** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల పరంపరలో భాగంగా ఈరోజు ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి , లోని అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా భద్రతపై ఫ్లాష్ మాబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల్లో చైతన్యం పెంపొందించడం, వారి హక్కులపై అవగాహన కల్పించడం మరియు మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో భాగంగా... విద్యార్థులు, విద్యార్థినులు కలిసి మహిళా భద్రత, మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం వంటి అంశాలపై సందేశాత్మకంగా ఫ్లాష్ మాబ్ ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ద్వారా మహిళలు తమ హక్కులను తెలుసుకుని, ఎలాంటి అన్యాయం జరిగినా ధైర్యంగా ఎదుర్కొని చట్టపరమైన సహాయం తీసుకోవాలని సందేశం అందించారు. ఈ సందర్భంగా మహిళా డీఎస్పీ మాట్లాడుతూ... మహిళలు భయపడకుండా ముందుకు రావాలని, తమపై ఎలాంటి వేధింపులు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ పలు చర్యలు చేపడుతున్నదని, డయల్ 100, శక్తి టీమ్స్ వంటి సేవలను వినియోగించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సీఐలు హేమంత్ కుమార్, వెంకటేశ్వర్లు, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల నిర్వాహకులు అనంత రాముడు, ఎస్సై విజయ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరవాసరంలో మార్చి 13 నుండి 16వరకూ అఖిల భారత స్థాయి నాటిక పోటీలు.

**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.మార్చి 5.** వీరవాసరం కళాపరిషత్ సేవా సంఘం 12వ వార్షికోత్సవం సందర్భంగా మార్చి 13 నుండి 16 వరకు నాలుగు రోజుల పాటు అఖిల భారత స్థాయి నాటిక పోటీలు పూర్వ స్నేహ పబ్లిక్ స్కూల్ నందలి చిలకమర్తి కళా ప్రాంగణం వద్ద గుండా లక్ష్మి రత్నావతి కళా వేదికపై నిర్వహిస్తున్నట్లు కళా పరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ ప్రధాన కార్యదర్శి పాలా ఆంజనేయులు తెలిపారు 13న రాత్రి 7 గంటలకు కేంద్ర మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్,నిమ్మల రామానాయుడు భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తదితర ప్రజాప్రతినిధులతో ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుం దన్నారు. అనంతరం కృష్ణా ఆర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ గుడివాడ వారిచే ద్వారబంధాల చంద్రయ్య నాయుడు నాటిక ప్రదర్శింపబడు తుందన్నారు. 14న రాత్రి 7గంటల నుండి చైతన్య కళా స్రవంతి ఉక్కునగరం విశాఖపట్నం వారి "అగ్నిసాక్షి" క్రాంతి ఆర్ట్ దియేటర్ నెల్లూరు వారి "ఫోటో" ఎస్ వి రంగారావు కళా స్రవంతి కాకినాడ వారి "ఆచమనం "నాటికలు ప్రదర్శింపబడతాయన్నారు 15వ తేదీ రాత్రి 7 గంటల నుండి సాయి ఆర్ట్స్ కొలకలూరు వారి "జనరల్ బో?గీలు " మానవత యడ్లపాడు వారి "అందరూ మంచివారే" శ్రీ రమణ కళానిలయం గుంటూరు వారి "మాతృత్వం "నాటికలు 16 వ తేదీ రాత్రి 7 గంటలకు హర్షా క్రియేషన్స్ విజయవాడ వారి "చెరిగిపోని చిరునామా" నాటిక ప్రదర్శింపబడుతుంద న్నారు. 16వ తేదీ రాత్రి 7గంటలకు జరిగే ముగింపు సభలో శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఎమ్మెల్సీలు వంక రవీంద్రనాథ్ కౌరు శ్రీనివాస్ బొర్రా గోపీమూర్తి తదితర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని ఉత్తమ ప్రదర్శన ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ రచయిత లకు బహుమతి ప్రధానం చేస్తారని వారు తెలిపారు. నాటిక ప్రదర్శనలకు ముందు విద్యార్థుల నాట్య ప్రదర్శనలు ఉంటాయని, ముగింపు సభలో ప్రపంచ స్థాయి కరాటే పోటీలలో 2వ స్థానం పొందిన విద్యార్థి కె అభిలాష్ కు సన్మానం జరుగుతుందని ఉపాధ్యక్షులు ఆకుల లీలా కృష్ణ, రాయపల్లి వెంకట్ సహాయ కార్యదర్శులు వర్ధినీడి సురేష్ బాబు, గ్రంధి రత్నాకిషోర్, కోశాధికారి తోలేటి వెంకటేశ్వరరావు తెలిపారు. సభా నిర్వహణను గ్రంధి రామానుజరావు, సన్మాన కార్యక్రమంను నుదురుపాటి భానుమూర్తి చూస్తారని కళా పరిషత్ కార్యవర్గ సభ్యులు పర్యవేక్షిస్తారని వారు తెలిపారు.

# సర్పంచ్ చిర్రి జగదాంబ చొరవ దశాబ్దాల కల సాకారం..

### సిమెంట్ రోడ్లతో కొత్త కళ
### నిధుల వినియోగంలో పారదర్శకత, పనుల్లో నాణ్యతే లక్ష్యంగా సర్పంచ్ చిర్రి జగదాంబ.
### ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు ముఖ్యంగా సిమెంట్, ఇసుక మిశ్రమ నిష్పత్తిని స్వయంగా తనిఖీ చేస్తూ, ఇంజనీరింగ్ ప్రమాణాల ప్రకారం పనులు జరిగేలా చూస్తున్నారు.
### ప్రజాగ్రామానికి శాశ్వత ప్రాతిపదికన రోడ్లు అందుబాటులోకి రావాలన్నదే తన తపనని ఆమె మాట్లాడారు."











**(?జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి) :** జీలుగుమిల్లి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు సరికొత్త రూపు సంతరించుకుంటున్నాయి. గ్రామస్తుల దశాబ్దాల నాటి కలలను సాకారం చేస్తూ, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా సర్పంచ్ చిర్రి జగదంబ ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

**మౌలిక సదుపాయాలకు పెద్దపీట :**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.25 లక్షల భారీ నిధులతో పలు ప్రధాన అంతర్గత రహదారులను సిమెంట్ (సీసీ) రోడ్లుగా మారుస్తున్నారు.

**స్మశాన వాటిక దారి:** స్థానిక హౌసింగ్ ఆఫీసు నుండి హిందూ స్మశాన వాటిక వరకు 340 మీటర్ల పొడవునా నూ తన రహదారిని నిర్మించారు. గతంలో గుంతలమయంగా ఉన్న ఈ మార్గంలో అంత్య క్రియల సమయంలో ప్రజలు పడే ఇబ్బందులకు ఇప్పుడు చెక్ పడింది.

**అంతర్గత రహదారులు:** మైలవరపు మల్లికార్జున్ నివాసం నుండి రాము నివాసం వరకు 36 మీటర్లు, అలాగే పొట్ట ప్రసాద్ ఇంటి నుండి కొప్పుల సత్యనారాయణ ఇంటి వరకు 37 మీటర్ల మేర సిమెంట్ రోడ్లను నిర్మించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచారు.

**సర్పంచ్ పర్యవేక్షణ - గ్రామస్తుల హర్షం:** గతంలో వర్షాకాలంలో బురదమయంగా మారే ఈ వీధుల్లో ఇప్పుడు వృద్ధులు, విద్యార్థులు సులభంగా ప్రయాణించగలు గుతున్నారు.పనులు నాణ్యతలో రాజీ పడకుండా సర్పంచ్ స్వయంగా పర్యవేక్షించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి కార్యకర్త మొబైల్‌లో 'మై టీడీపీ' యాప్

### లక్ష్మీపురంలో లీడర్ టు కేడర్ కార్యక్రమం

**ఎటపాక, మార్చి 05 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "లీడర్ టు కేడర్" కార్యక్రమం నిర్వహించి మై టీడీపీ యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని యాప్ వినియోగంపై వివరాలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాలు, అలాగే రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎటపాక టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నుండి బూత్ స్థాయి వరకు జరిగే పార్టీ కార్యక్రమాలు, సమాచారం, సూచనలు క్షణాల్లో కార్యకర్తలకు చేరేలా మై టీడీపీ యాప్ రూపొందించబడిందని చెప్పారు. ప్రతి టీడీపీ కుటుంబ సభ్యుడు తమ మొబైల్ ఫోన్‌లో యాప్‌ను తప్పకుండా ఇన్‌స్టాల్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని కార్యకర్తలకు యాప్ ఉపయోగాలు వివరించి, పోస్టర్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సులభంగా యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ ద్వారా పార్టీ కార్యక్ర మాల వివరాలు, నాయకుల సందేశాలు, సభ్యత్వం వంటి సేవలు ఒకే వేదికలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని పలువురు కార్యకర్తలు ఇప్పటికే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఇతరులకు కూడా తెలియజేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉండేటి రమేష్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, దమ్మల పాపారావు, సయ్యద్ కరీం, మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య, శ్యామల రాజేష్, గాంధీ, సోడి భీమయ్య, జనసేన నాయకుడు మొల సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# జీలుగుమిల్లిలో పారిశుధ్య విప్లవం

**సర్పంచ్ చిర్రి జగదాంబ చొరవతో మారుతున్న గ్రామ ముఖచిత్రం..!**

**గత కొంతకాలంగా పేరుకుపోయిన మురుగు సమస్యలను పరిష్కరించడానికి డ్రైనేజీల క్లీనింగ్‌ను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం**

**కార్యాలయానికి పరిమితం కాకుండా, స్వయంగా వీధుల్లో తిరుగుతూ పారిశుధ్య కార్మికులకు దిశానిర్దేశం చేయడం.**

**( జీలుగుమిల్లి/ ప్రజాజ్యోతి ):** పాలకులకు చిత్తశుద్ధి ఉంటే గ్రామ రూపురేఖలు ఎలా మారుతాయో జీలుగుమిల్లి సర్పంచ్ చిర్రి జగదాంబ నిరూపిస్తున్నారు. కేవలం పదవికే పరిమితం కాకుండా, ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ఆమె చేపడుతున్న పారిశుధ్య పనులు ఇప్పుడు మండలవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

**యుద్ధ ప్రాతిపదికన పనులు :** గత కొంతకాలంగా పేరుకుపోయిన మురుగు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా జగదాంబ అడుగులు వేస్తున్నారు. స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, పారిశుధ్య కార్మికులకు దిశానిర్దేశం చేస్తూ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

**విద్యార్థినుల భద్రత:** కాపుల బజార్‌లోని లేడీస్ హాస్టల్ నుండి హిందూ స్మశాన వాటిక వరకు డ్రైనేజీని క్లీన్ చేయించడం వల్ల విద్యార్థినులకు కలుషిత నీటి భయం తొలగింది.

**దుర్వాసన రహిత వీధులు:** బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి పంచాయతీ ఆఫీస్ వరకు ప్రధాన రహదారి వెంట డ్రైనేజీలను శుభ్రం చేయించి, పారిశుధ్య సమస్యను వేళ్లతో సహా తొలగించారు.

**నివాస ప్రాంతాల ప్రక్షాళన:** బొంతు బాబురావు ఇంటి నుండి మద్రి ప్రదీప్ ఇంటి వరకు, బాసిన రాజబాబు ఇంటి నుండి బొంతు వెంకటేశ్వరరావు ఇంటి వరకు ఉన్న వీధుల్లో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టారు.

**ప్రజలసర్పంచ్ :**"గ్రామమే నా దేవాలయం – ప్రజలే నా దైవం" అన్న నినాదంతో సాగుతున్న జగదాంబ పనితీరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్య రాకముందే నివారణ చర్యలు చేపట్టడం ఆమె ప్రజా పక్షపాత వైఖరిని చాటుతోందని స్థానికులు కొనియాడుతున్నారు. అపరిశుభ్రతపై యుద్ధం ప్రకటిస్తూ, జీలుగుమిల్లిని ఆదర్శ పంచాయతీగాతీర్చిదిద్దు తున్నసర్పంచ్‌పైఅభినందనలజల్లు కురుస్తోంది.






## నేరేడువలస గ్రామ రైతుల భూముల కబ్జాకు భూముల వ్యాపారి ప్రయత్నాలు.




**జె.సిబి. తో బండ రాళ్లు .చెట్లు తొలగింపు.**

**విలేకరులను ఆశ్రయించిన రైతులు.**

**అనంతగిరి మండలం. మార్చి 5. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.:** గిరిజన రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని భూ కబ్జా కోరలు రైతులు సాగు చేసుకుంటూ జీవనంసాగిస్తున్న భూములను కూడా వదలకుండా కబ్జాకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. బీం పోలు పంచాయితీ. నేరేడు వలస గ్రామానికి చెందిన సుమారు 11. మంది గిరిజన రైతులు నంద కోట రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 102.లో ఉన్న భూములను పూర్వం నుండి సాగుచేస్తూ వస్తున్నారు వాస్తవానికి రైతులు సాగు చేస్తున్న భూములు ప్రభుత్వానికి సంబంధించినవి. అయితే సాగు చేస్తున్న రైతులకు ఎటువంటి జీవనాధారం లేనందున సాగులో ఉన్న వ్యక్తులను గుర్తించి కొంతమందికి డిపట్టా పాస్ పుస్తకాలు అందజేసి ఉన్నారు. మరి కొంతమందికి సర్వే నిర్వహించి డి పట్టాలుఇవ్వాల్సి ఉంది. ఇదే భూములు పక్కన ఒకవ్యాపారి రైతులనుండి కొంత భూములను కొనుగోలు చేసి ఉన్నారు. కొనుగోలు చేసినభూములకు సర్వే నెంబర్ 102.లో ఉన్న భూములకు ఎటువంటి సంబంధం లేదు అయినప్పటికీ సదరు భూముల వ్యాపారి రైతులుసాగుచేస్తున్న భూములు కూడా తన పరిధిలో ఉన్నాయంటూ రైతులు సాగు చేస్తున్న భూములను స్వాధీనపరచుకొని జె.సి.బితో బండరాలు.చెట్లు తొలగిస్తూ భూ చదును చేస్తున్నారని రైతులు. గ్రామపంచాయతీ పెద్దలు గురువారం నాడు అనంతగిరిలో విలేకరులను ఆశ్రయించి వివరాలు అందజేశారు. అంతేకాకుండగేడ్డపోరంబోకు భూమిని కూడా భూవ్యాపారిఆక్రమించి ఉన్నారని గుర్తు చేశారు. మండల రెవెన్యూ శాఖ అధికారి స్పందించి న్యాయం చేయాలని రైతులు కోరారు.

## టీడీపీ నాయకుడు బుల్లియ్య మృతి పార్టీకి తీరని లోటు

నామన రాంబాబు,డొక్కా నాగబాబు.



**అంబాజీపేట: ప్రజాజ్యోతి మార్చి 5:** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు యన్.టి.ఆర్.యువసేన అధ్యక్షులు వక్కలంక వీరభద్ర శర్మ (బుల్లియ్య) మృతి పార్టీకి తీరని లోటని తూర్పు గోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నామన రాంబాబు టిటీడీ పాలక మండలి మాజీ సభ్యులు డొక్కా నాథ్ బాబు లు అన్నారు.ముందుగా ఆయన పార్థివదేహానికి నాయకుల సమక్షంలో పూల మాలలు వేసి పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించి సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది.బుల్లియ్య మాజీ లోక్ సభ స్పీకర్ జీ.యంమ్.సీ బాలయోగి,మాజీ మంత్రి మెట్ల సత్యనారాయణ వారి శిష్యుడిగా పార్టీ లో కీలకంగా వ్యవహరించేవాడు.ఈ కార్యక్రమంలో బొంతు పెదబాబు,గణపతి వీర రాఘవులు, గ్రామ సర్పంచ్ జల్లి బాలరాజు, గ్రామ మాజీ సర్పంచ్ నూకపెయ్యి చిన్న,గిడ్డి ఆనంద్,అరిగెల బలరామమూర్తి, టిడిపి జిల్లా నాయకులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు, దువ్వూరి సురేష్,రమణం రాముా, దంతులూరి శ్రీనురాజు,మట్టపర్తి భారతి, గుమ్మడి వెంకటేశ్వరరావు, నేదునూరి రాజ్ కుమార్, కత్తుల బాలరాజు,సత్యాల కొండలరావు, నేదునూరి బాబులు తదితరులు పాల్గొన్నారు.

## రాచమల్లు వారి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన వైయస్ జగన్



**మార్చి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ద్వితీయ కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి వైయస్సార్సీపి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ ప్రజలు అభిమానులు కార్యకర్తలు హాజరయ్యారు.

## ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామి వారి బ్రహ్మోత్సవాల పై సమీక్షా సమావేశం.

**ఏప్రిల్ 1 న రాముల వారి కల్యాణోత్సవం సందర్భం గా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,ఎస్.పి, టిటిడి జె ఈ ఓ తో కలసి సంబంధిత టి టి డి, జిల్లా అధికారులతో సమీక్ష.!**




**మార్చి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల నిర్వహణ పై గురువారం సాయంత్రం ఒంటిమిట్ట టిటిడి అతిథి గృహం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, టిటిడి జె ఈ ఓ వీర బ్రహ్మం, ఎస్ పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ లతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్చి 26 న అంకురార్పణ,మార్చి 27న శ్రీరామనవమి పర్వదిన ధ్వజారోహణము తో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహణ కు టి టి డి అధికారులు కోదండరామ స్వామి వారి ఆల యం, కళ్యాణ వేదికల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను, సంబంధిత అంశాలను జిల్లా కలెక్టర్ వారికి టి టి డి జే ఈ ఓ వివరించారు. రాముల వారి బ్రహ్మోత్సవాల నిర్వహణ, ఏప్రిల్ 1 న రాముల వారి కల్యాణోత్సవం సందర్భం గా రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు ముఖ్యమంత్రి చేతుల మీదుగా సమర్పణ నేపథ్యం లో భద్రతా ఏర్పాట్లు, భక్తుల రద్దీ నిర్వహణ– గ్యాలరీ ల నిర్వహణకు ప్రత్యేక అధికారుల నిర్వహణ, మెడికల్ సదుపాయాలు– భక్తులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ, అంబులెన్స్ వాహనం ఏర్పాట్లు,పార్కింగ్ ప్రదేశాల నిర్ణయం,బ్యారీ కేడింగ్, ఆలయం చుట్టూ వాహన సేవల నిమిత్తం రోడ్డు మరమ్మతులు,హెలిప్యాడ్, కడప టౌన్ నుండి,రైల్వే స్టేషన్ నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు, మీడియా కవరేజ్ నిమిత్తం లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు,టి టి డి అన్నదానం –గ్యాలరీ లలో పంపిణీ, పానకం, పంపిణీ, నిరంతర విద్యుత్తు సరఫరా, పుష్పాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్ష చేస్తున్న జిల్లా కలెక్టర్,టి టి డి జే ఈ ఓ.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, సంబంధిత టి టి డి అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి 10,000 రూపాయలు విరాళాలు అందజేత

**పత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో శ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి మహోత్సవాల లో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని అన్నదాన కార్యక్రమానికి 10,000 రూపాయలు విరాళాలు అందజేసిన**




**తేది:05-03-2026కాకినాడ జిల్లాపత్తిపాడు నియోజవర్గం :** ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఽ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఽ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు గారుఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గంట గంగబాబు గారు,తోలేటి శేఖర్ గారు,ముమ్మిడి వీరబాబు గారు,గంట లచ్చబాబు (బుజ్జి ) గారు,సుంకర తమ్మారావు గారు,గంట చిట్టిబాబు గారు,శైలు నాగేశ్వరరావు గారు,నార్లంక చక్రరావు గారు,నార్లంక వెంకన్నబాబు గారు,అర్జంపూడి రాంబాబు గారు,కొప్పన సత్తిబాబు గారు,చెవల వెంకన్న గారు,గంట పండు గారు,కోలుమాటి చిన్ని గారు,షేక్ సత్తిబాబు గారు,ఎంపీటీసీ నానిపల్లి చంటి గారు,కోలా తాతబాబు గారు,కోలా సూరిబాబు గారు,దాడి పుత్తయ్య గారు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి



**పెద్దకడబూరు మార్చ్ 5 (ప్రజా జ్యోతి ):** పెద్దకడబూరు YSRCP గ్రామ నాయకులు మాజీ వాలింటర్ దయ్యాల షాబీర్ భాష భార్య కు 20.484 –రూపాయలు. జాలవాడి గ్రామానికి చెందిన వడ్డే రమేష్ భార్య సునీత కు 30.028– రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చేక్ లు టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రామకాంత్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ లు పంపిణి చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పార్టీలకతీతంగా పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు విడుదల చేయడం జరిగిందని వారున్నారు ఇంకా ఎవరైనా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చుయివంటే వాటి బిల్లులు తెచ్చిస్తే వాటిని కూడా సీఎం ఆఫీస్ అమరావతి కి పంపిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు మైనార్టీ సెల్ నాయకులు కటిక మహబూబ్ బాషా డిష్ వీరేష్ నాగరాజు జాలవాడి గ్రామ నాయకులు ముక్కన్న మునియప్ప తదితరులు పాల్గొన్నారు

## పి.సి.పి.ఎన్.డి.టి చట్టాన్ని ఉల్లంఘిస్తే జైలు శిక్ష,జరిమానా విధిస్తారు

**కౌమారదశలో లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్యంపై అవగాహన**



**కనిగిరి మార్చి 5 ప్రజాజ్యోతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళల భద్రతపై జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రభుత్వ శాఖల సమన్వయంతో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని బొగ్గులు గొంది కాలనీ అంగన్వాడి కేంద్రం నందు కౌమార బాలికలకు మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గర్భధారణ పూర్వ మరియు జనన పూర్వ రోగ నిర్ధారణ పద్ధతులు (పి సి పి ఎన్ డి టి ) చట్టం పై అవగాహన కలిగించారు.లింగ వివక్షను తగ్గించడం మరియు ఆడ పిల్లల సంఖ్యను పెంచడమని తెలిపారు.భారతదేశంలో స్త్రీ భ్రూణ హత్యలను అరికట్టడానికి మరియు లింగ నిష్పత్తిని మెరుగుపరచడానికి రూపొందించబడిన చట్టమని తెలిపారు.ఇది గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలను, ప్రకటనలను పూర్తిగా నిషేధిస్తుందని ఈ అవగాహన కలిగించారు.చట్టాన్ని ఉల్లంఘిస్తే జైలు శిక్ష,జరిమానా విధిస్తారని తెలిపారు.అలాగే కౌమారదశలో లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్యం పై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్లు పార్వతి, సుమతి, ఏ ఎన్ ఎం దొరసాని, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్ అంకమ్మ,ఆశా కార్యకర్తలు,తల్లిదండ్రులు,కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలి -జడ్జి బి. రూపశ్రీ



**కనిగిరి మార్చి 5 ప్రజాజ్యోతి :** సమాజంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని, ఇది ఒక దురాచారమని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జడ్జి బి రూపశ్రీ స్పష్టం చేశారు.బాల్య వివాహ రహిత భారతదేశం కోసం బాల్య వివాహ నిర్మూలన కు 100రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలు నిర్మూలనకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన హెల్ప్ లైన్ నంబర్ ల ప్రచార గోడ పత్రికను కోర్టు ఆవరణలో జడ్జి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చిన్న వయసులో వివాహం పిల్లల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని, చట్టాన్ని ఉల్లంఘించి పెళ్లిళ్లు జరిపితే కఠిన శిక్షలు,జరిమానాలు తప్పవని వారు హెచ్చరించారు. బాల్య వివాహ నిరోధక చట్టం--2006, పోక్సో చట్టం--2012 ప్రకారం ఇవి నేరమని ఆమె పేర్కొన్నారు. బాల్య వివాహ నిర్మూలన కు 100రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ ముక్త్ భారత్ నినాదంతో నల్సా ఆదేశాల మేరకు రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో లైన్ డిపార్ట్మెంట్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో బాల్య వివాహల నిర్మూలనకు కనిగిరి కోర్టు పరిధిలోని గ్రామాలలో పాఠశాల,కాలేజిలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పారాలిగాల్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూదం,కోడి పందాలు ఆడినా చూసినా నేరమే!..

పేకాటరాయుళ్లు అరెస్టు!..

ఎస్సై సంతోష్ కుమార్!..



**వి.ఆర్.పురం,మార్చి (ప్రజాజ్యోతి) :** వరరామచంద్రాపురం మండల పరిధిలోని రేఖపల్లి గ్రామ శివారులో పేకాటరాయుళ్లు,పేకాట ఆడుతున్నట్లుసమాచారం మేరకు వి.ఆర్.పురం, ఔట్పుట్స్ నందు ఎస్సై సంతోష్ కుమార్,తన సిబ్బందితో రైడ్ చేయిగా9మంది వ్యక్తులు పేకాట ఆడుతుండగా పట్టుబడ్డారు.వారినుండి 20,500/రూపాయలు,అమౌంట్ సీజ్ చేసి, అరెస్ట్ చేయడం జరిగిందని,ఎస్సై సంతోష్ కుమార్,గురువారం మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. వారిపై 9(1) ఏ.పీ గేమింగ్ ఆక్టిగా కేసునమోదు చేయడమైనదని అన్నారు. ఎవరైనా పేకాట,కోడిపందాలు, జూదాలు,ఆడవద్దని చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ రైడ్ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తుమ్మల వారి వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు,పలువురు వైసీపీ నేతలు



**దువ్వూరు, మార్చి 05 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి మండల నేత, మాజీ సర్పంచ్ తుమ్మల వెంకట కొండారెడ్డి కనిష్ట పుత్రిక సింధూజ రెడ్డి ,విశ్వేశ్వర రెడ్డిల వివాహ రిసెప్షన్,విందు వేడుకలు బుధవారం రాత్రి మైదుకూరు పట్టణ పరిధిలోని కె.ఎస్.సి కళ్యాణ మండపంలో జరిగింది.ఈ రిసెప్షన్ వేడుకల్లో మైదుకూరు, ప్రొద్దుటూరు మాజి శాసన సభ్యులు శెట్టి పల్లె రఘు రామి రెడ్డి, రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ రామ గోవింద్ రెడ్డి,వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తో పాటు పలువురు వైఎస్ఆర్ సీపీ ముఖ్య నేతలు పాల్గొని కాబోయే నూతన దంపతులు కలకాలం చూడముచ్చటైన జంటగా ఉండాలని అక్షింతలు చల్లి దీవించారు.

## వల్లభనేని కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు

- నూతన వధూవరులను ఆశీర్వదించిన రమణారావు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లభనేని సతీష్ ,రాజేశ్వరీ కుమార్తె వివాహ వేడుక కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ కుటుంబ సభ్యులు ఆయన స్వాగతం పలికారు. అనంతరం నూతన వధూవరులను రమణారావు ఆశీర్వదించారు. వీటితో పాటు నగరంలో పలు శుభకార్యాలకు ఆయన హాజరయ్యారు.

# ఇరాన్ పై దాడిని వెంటనే ఆపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆద్వర్యంలో ప్రజా సంఘాల నిరసన

**(అనంతపురం ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 05):** అనంతపురం పట్టణంలో ప్రెస్ క్లబ్ నుండి టవర్ క్లాక్ వరకు అమెరికా ఇజ్రాయిల్ దేశాలు కలిసి ఇరాన్ పై యుద్ధం వెంటనే ఆపాలనీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అనంతపురం జిల్లా కమిటీ నిరసన తెలియజేయడం జరిగింది. ఇరాన్ దేశంలో యురేనియం నిలువలో ఉన్నాయని ఏకపక్ష నిర్ణయంతో యుద్ధం ప్రకటించి ఆ దేశం పై బాంబుల వర్షం కురిపించడం జరిగింది. అందులో భాగంగా ఒక పాఠశాలపై బాంబులు వేయడం వలన చిన్న పిల్లలు దాదాపు నూట అరవై మంది మరణించడం జరిగింది. అదేవిధంగా మరొక వెయ్యి మంది ప్రజలు కూడా చనిపోవడం జరిగింది. అమెరికా ఇజ్రాయిల్ కి సపోర్ట్ చేసి ఇరాన్లో ఉన్న ఆయిల్ సంపత్తిని సొంతం చేసుకోవాలని దురుద్దేశ్యంతో చేయడం జరిగుతుందని, అమెరికా సామ్రాజ్యవాద దేశం ప్రపంచ దేశాల మీద సమస్యలు సృష్టిస్తూ ఆయుధాలు అమ్ముతూ వ్యాపారాన్ని బలోపేతం చేసుకుంటున్నది కనుక ఇరాన్ పై



యుద్ధం వెంటనే ఆపాలని అమెరికా ఇజ్రాయిల్ దేశాలకు తెలపడం నిరసన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి రాయుడు, ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు రామాంజినేయులు, మండల కమిటీ




పార్టు, ఐఎఫ్టీయు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎదురత్నం, ఐఎఫ్యు జిల్లా కమిటీ సభ్యులు ఎర్రిస్వామి, పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు వీరనారప్ప, జిల్లా కార్యదర్శి వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి 8వ వార్షికోత్సవ వేడుకలు

--ఆలయం వద్ద భారీ అన్నదానం

**కాకినాడ జిల్లా మార్చి 05 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేయున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఎనిమిదో కళ్యాణ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా ముగిసాయి.స్వామివారి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి కిర్లంపూడి,చిల్లంగి,జగపతినగరం తోపాటు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదములు స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, జగపతి నగరం మాజీ సర్పంచ్ పెంట కోట నాగబాబు,ఆలయ కమిటీ సభ్యుల మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు, ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాముల వీరబాబు,శరకణం భద్రం,వేగి రామకృష్ణ, పాముల చంటిబాబు,పెంటకోట శ్రీరాములు,మళ్ల నాగు, నక్కా అప్పలరాజు,శరకణం తాతాజీ,గౌతు చిన్నా,యల్లపు నానాజీ,



బొడ్డేటి గణపతి,లంక మూర్తి,నైదాన బాబ్జి,సంగన వెంకటేశ్వర రావు,మద్దాల రాంబాబు,కాళ్ళ పోలారావు పలువురు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పోలవరం మండలంలో ఇంటి పన్నుల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్

వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలి ఎంపీడీవో శ్రీనివాస బాబు ఆదేశం



**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) :** పోలవరం మండలంలో ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. శ్రీనివాస బాబు తెలిపారు. గురువారం మండలంలోని బాపూజీ కాలనీ, కృష్ణారావు పేట ప్రాంతాల్లో జరుగుతున్న పన్ను వసూళ్ల ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

?ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. పన్నుల వసూళ్లలో ఎటువంటి అశ్రద్ధ వహించరాదని, ఈ నెల చివరి నాటికి అన్ని గ్రామాల్లో 100 శాతం వసూళ్లు పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను, సిబ్బందిని ఆదేశించారు.

**క్షేత్రస్థాయి పరిశీలన:** సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి పన్ను వసూలు ప్రక్రియను పర్యవేక్షించారు.

**ఆన్‌లైన్ రసీదులు:** పన్ను చెల్లించిన వెంటనే యజమానులకు తప్పనిసరిగా ఆన్‌లైన్ రసీదులు అందజేయాలని సూచించారు.

**ప్రజల సహకారం:** సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని గృహ యజమానులను కోరారు.

?ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రత్నబాబు, సిబ్బంది శ్రీలక్ష్మి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## 3వందల కుటుంబాల ముస్లిం సోదరులకు నిత్యావసర సరుకులు పంపిణీ.



**మార్చి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** పోరుమామిళ్ల పట్టణంలో రంజాన్ మాస సందర్భంగా ఇఫ్తార్ తోఫా పురస్కరించుకొని కోట , ఉద్దికట్ట, బెస్త వీధి, సుందరయ్య కాలనీ, మహబూబ్నగర్, బంగ్లా మసీదుల లోని ముస్లిం సోదరులకు 3వందల కుటుంబాలకు నిత్యావసర సరుకులను షేక్ డింగిరి హసన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షఫీ మౌలానా, హుదేపా, హసన్, మాలిక్ మరియు మన్నూరు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామ్మోహన్ రెడ్డి మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కె.తిమ్మాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం!

పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసీ చేయించుకోవాలి.

రైతు సోదరులు నాణ్యత ప్రమాణాలు పాటించి శనగలు, కందులు కొనుగోలు కేంద్రానికి తీసుకుని రావాలి.

మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్టారెడ్డి.




**మార్చ్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలోని కె తిమ్మాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో శనగ పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ కేవైసీ చేయించుకొని ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర 5875లకు అమ్ముకోవాలి అన్నారు. పంట నమోదుచేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలి అన్నారు.అనంతరం గ్రామంలో సాగు చేసిన కొర్ర పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించారు.వేసవి దృష్ట్యా పంట బెట్టకు రాకుండా,పంటకు నీటి తడులు అందించాలి అన్నారు.యూరియా అధికంగా వాడరాదు అన్నారు.తదుపరి గ్రామంలో ఉన్న ప్రాక్యూర్ మెంట్ సెంటర్ శనగలు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించినట్లు తెలిపారు. గోడౌన్ లో ఉన్న శనగ బస్తాలు లాట్ లను పరిశీలించారు.వేయింగ్ మిషన్ లో తూకాలని పరిశీలించారు.బస్తాలకు వేసే ట్యాగ్ లను,క్యూర్ కోడ్ స్లిప్ లను పరిశీలించారు.ఇప్పటివరకు 55 మంది రైతుల దగ్గర నుండి 1574 క్వింటాల శనగలను రైతుల నుండి కోనుగోలు చేసినట్లు నిర్వాహకులు వ్యవసాయ అధికారి కి తెలిపారు.రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి శనగలు, కందులను సెంటర్ కు తీసుకుని రావాలి అన్నారు.మద్దతు ధరకు అమ్ముకోవడానికి రిజిస్టర్ చేసుకున్న ప్రతి రైతు కు తమ కు వచ్చిన షెడ్యూల్ తేదీ ప్రకారం కొనుగోలు కేంద్రానికి తీసుకుని రావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సందీప్,సుధాకర్, రైతు సోదరులు పాల్గొన్నారు.

## బాణసంచా గోడౌన్ తనిఖీ




**లక్కిరెడ్డిపల్లి మార్చి 05 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి లోని టపాసులు దుకాణానీ రెవెన్యూ, విద్యుత్ శాఖ,అగ్నిమాపక సిబ్బంది బాణసంచా గోడౌన్లపై మెరుపు దాడులు నిర్వహించారు. కాకినాడ జిల్లా వేట్ల పాలెంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనను దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని టపాసుల దుకాణాన్ని రెవెన్యూ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. వీటికి సంబంధించిన బిల్లులను తనిఖీ నిర్వహించారు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ నిబంధనలను కనుగుణంగా టపాస్ తల గోడను నిర్వహించాలన్నారు అనంతరం వాటర్ ఫైరింగ్ ఫైర్ ఎగ్జిస్టింగ్ పలు పరికరాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రాంతి కుమార్, విద్యుత్ శాఖ ఏఈ హరినాథ్ అగ్నిమాపక కేంద్ర అధికారి గుణశేఖర్ రెడ్డి, ఏఎస్ఐ మస్తాన్, ఆర్ఐ రాజేష్, వీఆర్వో భార్గవ్ టపాస్ లో యజమాని చంద్రశేఖర్ నాగేంద్ర పాల్గొన్నారు.

# రణస్థలంలో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి

- పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి మహాభాగ్యం
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల
- సంఘం అధ్యక్షులు పిన్నింటి భానోజీ నాయుడు





**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** రణస్థలం పంచాయతీలో శ్రీకాకుళం జిల్లా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి మహాభాగ్యం కార్యక్రమంలో భాగంగా నిరంతరం పరిశుభ్రత కార్యక్రమాలను చేపడుతున్నారు. గ్రామంలోని చెత్త కుప్పలు ,రోడ్డు పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే పనులను సర్పంచ్ స్వయంగా పర్యవేక్షిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కాలువలు , చెత్తకుప్పలు శుభ్రంగా లేకపోతే దోమలు ప్రభావం ఎక్కువై అనారోగ్యం బారినపడే అవకాశం ఉంటుందన్నారు. గ్రామంలోని మహిళలు కూడా శుభ్రత కార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ తమ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే గ్రామం మొత్తం పరిశుభ్రంగా మారుతుందని తెలిపారు. గ్రామ పరిశుభ్రత కోసం ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# పిఠాపురంలో!..మార్చి14 న ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి!..

సభ్యత్వాల నమోదుకు సహాకరించండి!..

జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..





**వి.ఆర్.పురం,మార్చి(ప్రజాజ్యోతి)** :జనసేనపార్టీ, వరరామ చంద్రాపురం,మండలంలో జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వాల విషయం పై సమావేశంనిర్వహించడం జరిగిందని వివరించారు. గురు వారం కార్యకర్తలు సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సభ్యత్వాలుచేసే సాధక్,లు హాజరైనారు.మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, మాట్లాడుతూ జనసేనపార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,ఆశయాల మేరకు జెండా పట్టిన ఏకార్యకర్త కుటుంబం కూడా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో వారికి భరోసా నింపేవిధంగా అధ్యక్షులు ఏదైతే మంచి చేయాలనే సంకల్పంతో జనసేనపార్టీని ముందుకు తీసుకు వెళ్తున్నారని తెలిపారు.5 లక్షల రూపాయల బీమాతో కూడిన ఇన్సూరెన్స్ వచ్చే విధంగా రూపకల్పన చేశారని అన్నారు.పార్టీలో కార్యకర్త నుండి నాయకుడిగా ఎదిగే ఆలోచన ఉన్నవారికి శిక్షణ కార్యక్రమాలతో పాటు, ప్రతి కార్యకర్తను గుర్తించే విధంగా చర్యలు తీసుకున్నారని నిజంగా ఇదొక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని వివరించారు.ఈ పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామానికి తీసుకెళ్లేవిధంగా!జన సైనికులకు ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. అభిమానులకు,ప్రజలకు అర్థమయ్యేవిధంగా మండల ముఖ్య నాయకుల ఫోటోలతో ఫ్లెక్సీలు ముద్రించి పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టంచేశారు.మండలంలో సభ్యత్వాలు జరిపించాలని, పార్టీలో పదవులు పొందాలన్నా! స్థానికఎన్నికల్లో పోటీ చేయాలన్నా!ప్రతి ఒక్కరికి సభ్యత్వం తప్పనిసరని తెలిపారు. అదేవిధంగా మార్చి14న పిఠాపురంలో జరగబోయే ఆవిర్భావదినోత్సవానికి మండలం నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఆ సభను విజయవంతం చేయాలని జనసైనికులను,వీరమహిళలను,నాయకులను కోరడంజరిగిందిని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోట్ల రామ్మోహన్ రెడ్డి,కార్యదర్శి బాగుల అంజనరావు,యూత్ లీడర్స్ ముంజపు సాయిరాం,పెడపెట్ల పవన్ కళ్యాణ్, కార్యదర్శి,సహాయ కార్యదర్శిలు మాచర్ల వేణుబాబు, పెట్ట నాగేంద్రబాబు,ముంజపు శ్రీరామ్,చిన్నంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండువారిగూడెంలో 'ఆపరేషన్ వజ్రప్రహార్'..భారీగా నాటు సారా సీజ్!

50 లీటర్ల నాటు సారా స్వాధీనం..6 వేల లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు..రికార్డులు లేని 4 బైక్‌లు సీజ్

పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో కార్డన్ సెర్చ్



**ఎటపాక, మార్చి 05 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని గుండువారిగూడెం గ్రామంలో గురువారం పోలీసులు 'ఆపరేషన్ వజ్రప్రహార్'లో భాగంగా భారీ ఎత్తున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు, చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్ పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేపట్టారు.వార్త వివరాల్లోకి వెళ్తే.. గ్రామంలోని పలు అనుమానిత ప్రాంతాల్లో పోలీసులు సోదాలు నిర్వహించి సుమారు 50 లీటర్ల నాటు సారాను సీజ్ చేశారు. ఈ క్రమంలో మూడు కేసులను నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే, సారా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 6000 లీటర్ల బెల్లం ఊటను పోలీసులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అనంతరం గ్రామంలోని ద్విచక్ర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన పత్రాలు, రికార్డులు లేని నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో ఎటపాక సీఐ ఎం. కన్నపరాజు, ఎస్బీఎక్స్ సీఐ డి. దుర్గాప్రసాద్, ఎటపాక ఎస్సై జి. అప్పలరాజు మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి

: సీపీఎం డిమాండ్

కూటూరులో గ్రామ కార్యదర్శికి దరఖాస్తులు అందజేత



**కూనవరం, మార్చి 05 (ప్రజాజ్యోతి):** అర్హులైన 50 సంవత్సరాలు నిండిన వారికి, వితంతువులకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ కూనవరం మండలం లోని కూటూరు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తులు అందజేశారు.ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పాయం సీతారామయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నాయకులు 45 సంవత్సరాలు నిండిన ఎస్టీ, ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఎన్నికల్లో గెలిచి రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు కొత్త పెన్షన్లు ఎవరికీ మంజూరు చేయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోవడం "బోడి మల్లయ్య సామెత"లా మారిందని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. అర్హులైన వృద్ధులు, వితంతువులకు వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, లేనిపక్షంలో సీపీఎం పార్టీ తరఫున మండల పరిషత్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు మేకల నాగేశ్వరరావు, శాఖ సభ్యులు సోడే శ్రీరాములు, దరఖాస్తుదారులు నారాయణ, బాబురావు, గొర్రె వెంకటేశ్వర్లు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఫార్మా డ్రీమ్ జాబ్ మేళాను ప్రారంభించిన డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు

-- కూటమి ప్రభుత్వంతోనే యువతకు ఉపాధి

--పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి

--డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు



**కాకినాడ జిల్లా మార్చి 05 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** యువతకు ఉపాధి కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు,డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు.గురువారం కాకినాడ సూర్య కళామందిర్ లో కందా శ్యామ్ సుందర్ ఏర్పాటు చేసిన ఫార్మా డ్రీమ్ జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ఫార్మా కంపెనీలు రావడం జరిగిందని,తద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని,అదేవిధంగా రాబోయే ఐదు సంవత్సరాలలో మరిన్ని కంపెనీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.యువత తమ బంగారు భవిష్యత్తును కాపాడుకోని మంచి మార్గంలో నడిచి మీరు చదివే కళాశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చి విధంగా మీ నడవడిక ఉండాలని తెలియజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువతకు ఉపాధి కల్పన కోసం అనేక పరిశ్రమలు తీసుకురావడానికి ఇతర దేశాలతో చర్చలు జరుపుతున్నారని,తద్వారా యువత వేరే రాష్ట్రానికి వెళ్లకుండా తమ సొంత రాష్ట్రంలోనే ఉద్యోగం చేసే అవకాశం దక్కుతుందని తెలియజేశారు.

# ఒమ్మంగి శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగుండాలి

-ముద్రగడ గిరిబాబు



**కాకినాడ జిల్లా మార్చి 05( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** శ్రీ సత్తెమ్మ తల్లి ఆశీస్సులతూ ప్రజలందరూ చల్లగుండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు అన్నారు.గురువారం ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ 4 వ వార్షికోత్సవం సందర్భంగా ముద్రగడ గిరిబాబు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఇంటిపైనా ఉండాలని,అందరికీ ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామిశెట్టి నాని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,ఎంపిటిసి సాదనాల అప్పారావు,మాజీ సొసైటీ చైర్మన్ కొప్పన గంగారావు,రామకుర్తి రవిబాబు, సూరారపు ఏసుబాబు,ములికి వీరాస్వామి కొప్పన నాయుడు,కొప్పన రాంబాబు,గోపు వీరభద్రరావు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ధర్మవరంలో ఘనంగా బి కె ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**ప్రత్తిపాడు, కాకినాడ జిల్లా మార్చి 05 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు మండలం ధర్మవరంలోగురువారం సాయంత్రం భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు జువ్వల చినబాబు పాల్గొని సంఘ్ జెండా ఆవిష్కరించారు.దొడ్డిపట్ల సోమన్నదొర,గ్రంది సుబ్రహ్మణ్యం లు బలరాముడు,భరతమాత,దత్తోపంత్ ఠేంగ్డేజీ ల చిత్రపటాలకు పూజలు చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా మాట్లాడుతూ రైతు పండించనిదే మనుగడ లేదని రైతులు అంతా సంఘటితం కావాలని కోరారు.జువ్వల చినబాబు మాట్లాడుతూ గుండుసూది తయారు చేసే వారు కూడా వారి రేటు వాళ్లే నిర్ణయించుకుంటున్నారని కానీ రైతుకు మాత్రం ఆ అవకాశం లేదని ఇది చాలా అన్యాయమని రైతుల పండించిన పంటకు రైతులే రేటు నిర్ణయించుకునే అధికారం లేదని ఆవేదన చెందారు.చేబ్రోలు బాబూరావు మాట్లాడుతూ వ్యవసాయం చేసే యువకులకు ఎవరూ ఆడపిల్లను ఇవ్వడం లేదని ఆవేదన చెందారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు పెదిరెడ్ల గంగారావు,రామకుర్తి రాజుబాబు,జువ్వల దొరబాబు,గొనగాని గోపి,కోనేటి రాజుబాబు,దెందుకూరి జగ్గబాబు,బొల్లు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు లో వివాహ కార్యక్రమం కు హాజరైన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి



**మార్చి 5 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:-** వైయస్సార్ జిల్లా ప్రొద్దుటూరు లో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గారి కుమార్తె వివాహ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ౹ాజ మెంబర్ వై విశ్వేశ్వర రెడ్డి ఈ కార్యక్రమంలో రాయలసీమ లో ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు ఎమ్మెల్యేలు ఇతర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యడ్లగూడెం అభివృద్ధిలో మరో అడుగు ఇంటింటికీ రక్షిత మంచినీరే మా లక్ష్యం



**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** గామస్తుల దశాబ్దాల కల నెరవేరుస్తూ, ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా యడ్లగూడెం పంచాయతీ ముందడుగు వేస్తోంది. పోలవరం మండలంలోని యడ్లగూడెం గ్రామంలో సుమారు 6 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన నూతన మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులకు సర్పంచ్ పొడుం పుష్ప, గ్రామ కార్యదర్శి లక్ష్మీనారాయణ గురువారం ఘనంగా శంకుస్థాపన చేశారు.

**నాణ్యమైన నీరు – ఆరోగ్యవంతమైన గ్రామం :** ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గతంలో ఉన్న నీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని, అత్యాధునిక సౌకర్యాలతో ఈ ట్యాంకును నిర్మిస్తున్నట్లు తెలిపారు. "ప్రతి గడపకూ శుద్ధి చేసిన మంచినీరు అందించడమే మా ప్రాధాన్యత. గ్రామస్తుల ఆరోగ్యం, సౌకర్యం కోసం మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడబోము" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ అభివృద్ధి కార్యక్రమంలోమంగిన వెంకటరమణ పోలవరం టీడీపీ మండల అధ్యక్షులుకొరశిక శ్రీను ఉప సర్పంచ్పొడుం శ్యాం కుమార్, ఎస్. నాగు మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల నెల్లూరు రూరల్ నందుసెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పై అవగాహన కార్యక్రమం.




**మార్చ్ 5 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ) :** కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (జదీజ), నెల్లూరు క్షేత్ర కార్యాలయం గురువారం నిర్వహించిన ' అంతర్జాతీయ మహిళా దినోత్సవం" కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (జదీజ) ప్రతినిధి పి.హరికృష్ణ మాట్లాడుతూ మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఈరోజు అనగా మార్చి 5వ తేదీన గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో సహాయ సహకారాలు అందిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వారికి చేయూతని అందించి వాళ్ళని ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తుందని, అదేవిధంగా శాస్త్ర సాంకేతిక విద్య వైద్య ఉపాధి రంగాల్లో కూడా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక స్థానం కల్పిస్తుందని అన్నారు. సీనియర్ జర్నలిస్టు అనుముల జయప్రకాష్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి బాగా చదివి తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా భారత ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రత్యేక స్థానం కల్పిస్తుందని అనగా ఆర్మీ ఎయిర్ ఫోర్స్ మరియు అన్ని రంగాలలో ప్రత్యేక స్థానం కల్పిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశభక్తి గీతాలు మరియు వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు మరియు ప్రైజ్ మనీ అందజేశారు, వైస్ ప్రిన్సిపాల్ వి గాయత్రి, బోధన మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వినికిడి దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఈ బి దేవి





**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 05) :** అనంతపురం పట్టణంలో జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ నందు ప్రపంచ వినికిడి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. ఈ.బి. దేవి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆర్బీఎస్కే (RBSK) ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్.బి. విష్ణుమూర్తి పర్యవేక్షణలో వైద్య సిబ్బంది, డీఈఐసీ సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రపంచ వినికిడి దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం వినికిడి లోపాలపై అవగాహన పెంపొందించడం, ముందస్తు గుర్తింపు మరియు చికిత్స యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం. ఈ సందర్భంగా వినికిడి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా 11 మంది పిల్లలకి ఉచితంగా హియరింగ్ ఎయిడ్స్ మరియు కలర్స్ క్రేయాన్స్ పంపిణీ చేయడం జరిగింది. అధికారులు మాట్లాడుతూ చిన్నారుల వినికిడి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందిస్తే, వారి భవిష్యత్తు మెరుగ్గా ఉండగలదని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలలో వినికిడి సంబంధిత సమస్యలు గమనించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఐసీ వైద్యులు, డిఇఐసి మేనేజర్, ఆడియోలజిస్ట్లు, థెరపిస్టులు మరియు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏటూరు జెశ్వంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధులకు ఆహారం, పండ్లు పంపిణీ



**చింతకొమ్మదిన్నె, ప్రజాజ్యోతి -- శ్రీరామ్:** ఏటూరు జెశ్వంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా చింతకొమ్మదిన్నె మండలంలోని ఇందిరానగర్ వృద్ధాశ్రమంలో పేదలకు సహాయం అందించారు. ఈ సందర్భంగా వృద్ధులకు ఆహారం, పండ్లు మరియు అవసరమైన వస్తువులను టీడీపీ సీనియర్ నాయకుడు ఎట్టూరి రామచంద్ర రెడ్డి పంపిణీ చేశారు.
జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా నిర్వహించడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే మంచి సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి...!

ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు..జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ హెచ్చరిక

గురువారం జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 303 కేసులు నమోదు, రూ. 91818 జరిమానా విధించిన పోలీసులు



**మార్చి 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ హెచ్చరించారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 303 కేసులు నమోదు, రూ. 91,818 జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్.పీ తెలిపారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో వెళ్లే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని జిల్లా ఎస్.పీ సూచించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదకరమని , రాంగ్ రూట్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అంగన్‌వాడీ వర్కర్లపై పోలీసుల దాడి అమానుషం

: వైయస్సార్సీపీ అంగన్వాడీ విభాగం జిల్లా అధ్యక్షురాలు లావణ్య , రాష్ట్ర కార్యదర్శి వెంకట జ్యోతి ఆగ్రహం.



**మార్చి 5 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):**నెల్లూరు లోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్సార్సీపీ అంగన్వాడీ విభాగం జిల్లా అధ్యక్షురాలు లావణ్య , రాష్ట్ర కార్యదర్శి వెంకట జ్యోతి అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలకు వైయస్సార్సీపీ అండగా ఉంటుంది ఎన్నికల హామీల అమలు కోసం వారి తరపున పోరాడుతాం పోలీస్ దాడులతో ఉద్యమాలను అణచాలనుకోవడం అవివేకం.అంగన్‌వాడీ వర్కర్లపై పోలీసుల దాడి అమానుషమని, ఎన్నికల హామీలు అమలు చేయాలని కోరుతూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న అక్కచెల్లెమ్మలను దారుణంగా వేధించిందని వైయస్సార్సీపీ అంగన్వాడీ విభాగం జిల్లా అధ్యక్షురాలు లావణ్య , రాష్ట్ర కార్యదర్శి వెంకట జ్యోతి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు లోని పార్టీ జిల్లా కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలకు వేతనాలు పెంచుతానని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన చంద్రబాబు, రెండేళ్లుగా మభ్యపెడుతూ వచ్చారని వివరించారు. టెంట్‌లో ఉండి నిరసన వ్యక్తం చేస్తున్న ఉన్న మహిళలను వేకువ జామున ఒక్కసారిగా ఈడ్చి వ్యాన్‌లలోకి తరలించడం హేయమని చర్యగా పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్లకు వైయస్సార్సీపీ అండగా ఉంటుందని, ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ తరపున పోరాడుతామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదని వైయస్సార్సీపీ అంగన్వాడీ విభాగం జిల్లా అధ్యక్షురాలు లావణ్య , రాష్ట్ర కార్యదర్శి వెంకట జ్యోతి హెచ్చరించారు.

**రెండేళ్లుగా మభ్యపెడుతున్నారు :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం అత్యంత అమానుషంగా వ్యవహరించింది. ప్రభుత్వంతో చర్చలకు పిలుస్తామని ముందురోజు రాత్రి నమ్మబలికి వేకువజామున టెంట్లు కూల్చేసి అక్రమంగా అరెస్టు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలకు వేతనాలు పెంచుతానని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతోంది.ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అనేక దఫాలు శాంతియుతంగా నిరసనలు తెలిపిన అంగన్‌వాడీలను చంద్రబాబు ప్రతిసారీ మభ్యపెడుతూ వచ్చారు.ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టక పోవడంతో సోమవారం నిర్వహించిన 'ఛలో విజయవాడ' కార్యక్రమానికి అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు భారీగా పోటెత్తారు. మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటలకు అందరూ నిద్రిస్తుండగా వందలాది మంది మగ పోలీసులు ఒక్కసారిగా విరుచుకుపడి అంగన్‌వాడీ మహిళలను ఈడ్చి పారేశారు. వారు తేరుకునేలోగా టెంట్లు పడేసి, ఫ్లెక్సీలు చించేసి, ప్లకార్డులు విసిరేసి, అంతా చిందరవందర చేసేశారు. అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులు వ్యవహరించిన తీరును వైయస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తోంది. వారికి పార్టీ అండగా ఉండి వారి తరపున ఉద్యమిస్తుంది.

**హామీ అమలు చేయాలని కోరడం తప్పా?:** శాంతియుతంగా ఉద్యమించిన మహిళలపై కర్కశంగా వ్యవహరించింది. రోడ్డు పైనే సొమ్మసిల్లిన అంగన్‌వాడీలపై చంద్రబాబు సర్కారు పోలీసులను ప్రయోగించి విరుచుకుపడింది. అంగన్‌వాడీలు తేరుకుని ఏం జరుగుతోందో గ్రహించేలోపే మహిళలని కూడా చూడకుండా ఈడ్చి పారేసి పోలీసు వ్యాన్‌లలోకి ఎక్కించేశారు. గతంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలను గుర్రాలతో తొక్కించిన నీచ చరిత్ర చంద్రబాబుది. అంగన్‌వాడీలు బయటకు వెళ్లే అవకాశం లేకుండా చుట్టూ రోప్ పార్టీతో పోలీసులు దిగ్బంధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడి నుంచో తరలివచ్చిన వారిని కనీసం బ్యాగులు, సెల్‌ఫోన్లు కూడా తీసుకోనివ్వకుండా నిర్బంధించారు. చేతికి దొరికిన వారిని దొరికినట్లు అరెస్టు చేసి వ్యాన్లలోకి తోసేశారు.

**తమను ఎందుకు అరెస్టు చేస్తున్నారు..?** ఎక్కడికి తీసుకెళు న్నారు..? అని ప్రశ్నించిన వారికి సమాధానం చెప్పకుండా గెంటేశారు. ఈ సందర్భంగా జరిగిన పెనుగులాటలో పలువురు అంగన్‌వాడీ వర్కర్లు, కార్యకర్తలకు గాయాలయ్యాయి. తమను అక్రమంగా అరెస్ట్ చేసి కనీసం టాయిలెట్స్‌కు వెళ్లడానికి కూడా అనుమతించలేదని అంగన్‌వాడీ వర్కర్స్ వాపోతున్నారు.అంగన్‌వాడీ వర్కర్ల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు చూసి దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతోంది.

**మూల్యం చెల్లించుకోక తప్పదు :** అంగన్‌వాడీలు మాత్రమే కాదు.. టీచర్లు, ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు, పెన్షనర్లు ప్రభుత్వ తీరు పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఇప్పటికే అనేకసార్లు వినతులు, నిరసనలు తెలియజేశారు. అయినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన ఉండటం లేదు. ప్రభుత్వ చర్యలు ఇలాగే కొనసాగితే తగిన మూల్యం చెల్లించుకొక తప్పదు. ఈ సమావేశంలో నెల్లూరు రూరల్ అంగన్వాడీ అధ్యక్షురాలు రిజ్వానా , సిటీ అంగన్వాడీ అధ్యక్షురాలు రమీజా , ముంతాజ్ , శాలిని తదితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత ఆముదం పంటలో క్షేత్ర దినోత్సవం

– ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి



**కోసిగి మార్చ్ 05(ప్రజా జ్యోతి ):** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి మరియు భారత నూనెగింజల పరిశోధనా సంస్థ , రాజేంద్రనగర్ సంయుక్త ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక పథకం కింద కోసిగి మండలం కామండొడ్డి గ్రామంలో అధిక సాంద్రత ఆముదం (ఐ.సి.హెచ్ -- 5) పంటపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన రైతులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి పి. వరలక్ష్మి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ తినదగిన నూనెల మిషన్ పథకం ద్వారా దేశంలో నూనెగింజల పంటల ఉత్పత్తి పెంపుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా అధిక దిగుబడి రకాలు, శాస్త్రీయ సాగు పద్ధతులు మరియు పంట విస్తీర్ణం పెంపు ద్వారా రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐఐఓఆర్ ప్రధాన శాస్త్రవేత్త డా. పి. లక్ష్మమ్మ మాట్లాడుతూ, హెచ్‌డీపీఎస్ విధానంలో ఆముదం సాగు చేస్తే అధిక మొక్కల సాంద్రతలో సాగు చేయడం ద్వారా మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ విధానంలో కానోపీ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని, మొక్కల శాఖాభివృద్ధిని నియంత్రించి సమతుల్య పెరుగుదల కోసం పాక్లోబ్యూట్రాజోల్ వంటి గ్రోత్ రెగ్యులేటర్లను సిఫారసు చేసిన మోతాదులో వినియోగించడం వల్ల పుష్పోత్పత్తి మరియు గింజల ఏర్పాటులో మెరుగుదల సాధ్యమవుతుందని వివరించారు. అలాగే సరైన ఎరువుల నిర్వహణ, పురుగుల నియంత్రణ పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, నూనెగింజల పంటల విస్తీర్ణం పెంపు ద్వారా దేశంలో వంటనూనెల దిగుమతులను తగ్గించవచ్చని అలాగే ఎస్సీ-ఎస్టీ పథకం కింద రైతులకు టార్పాలిన్లు మరియు స్ప్రేయర్లు పంపిణీ చేశామని తెలిపారు. రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులు అనుసరిస్తే ఆముదం పంటలో మంచి లాభాలు పొందవచ్చని సూచించారు.ఈ అధిక సాంద్రత పద్ధతిని సరైన యాజమాన్య పద్ధతులతో పాటిస్తే, ఎకరాకు దాదాపు 12 క్వింటాళ్ల దిగుబడిని సాధించడం సులభతరమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డా. కె.టి. రమ్య, కోసిగి ఏడీఏ బాలవర్ధి రాజు, వ్యవసాయ అధికారి వరప్రసాద్ పాల్గొన్నారు.

# జనసేనా తీర్ధం పుచ్చుకున్న తూర్పుకాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు

- ఎమ్మెల్సీ కె నాగబాబు సమక్షంలో పార్టీలోకి చేరిక
- కండువా కప్పి ఆహ్వానం పలికిన నాగబాబు
- పార్టీ కోసం కట్టుబడి పనిచేసే మీ వంటి నాయకత్వం పార్టీకి అవసరం
- పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని దిశానిర్దేశం
- ఎమ్మెల్సీ నాగబాబు
- పార్టీ బలోపేతమే ధ్యేయంగా కృషిచేస్తా
- పార్టీ నాయకత్వం ఇచ్చే బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తా
- తూర్పుకాపు రాష్ట్ర అధ్యక్షులు మక్కా సాయిబాబు నాయుడు





**హైదరాబాద్ , ప్రజాజ్యోతి న్యూస్ :** జి సిగడాం మండలం పెంట గ్రామానికి చెందిన మక్కా సాయిబాబు నాయుడు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తూర్పుకాపు రాష్ట్ర అధ్యక్షునిగా ,జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా ,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకునిగా వివిధ పదవుల్లో ఉంటే విశేషంగా కృషి చేశారు. ఈయన సేవలకు మెచ్చి పార్టీ బలోపేతానికి ఇటువంటి నాయకత్వం అవసరమని విశ్వసించిన జనసేన పార్టీ నాయకత్వం ఈయనను ఆహ్వానించింది. ఈ మేరకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కె నాగబాబు సమక్షంలో ఎచ్చెర్ల జనసేన పార్టీ ఇంచార్జి విశ్వక్ షేన్ ఆధ్వర్యంలో మక్కాసాయిబాబు నాయుడు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో నాగబాబు మక్కా సాయిబాబు నాయుడికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అధికారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే నాయకులు పార్టీలోకి రావడం ఆనందంగా ఉంద న్నారు. సమాజ సేవా దృక్పథం కలిగిన మక్కా సాయిబాబు వంటి నాయకులు పార్టీలోకి చేరడం ద్వారా పార్టీ మరింత బలపడుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లవేళల కట్టుబ డి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా మక్కా సాయి బాబు నాయుడు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు ,ప్రజల పట్ల ఉన్న నిబద్ధత తనను ఆకట్టుకున్నాయన్నారు. పార్టీ బలోపేతం కోసం ,ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో జనసేన పార్టీలోకి చేరుతున్నానన్నారు. పార్టీ నాయకత్వం ఇచ్చే బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ ,గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోగిరి అప్పలనాయుడు ,సి. హెచ్ పైడి రాజు ,దుర్గారావు ,శ్రీనివాస రావు , కె సత్యన్నారాయణ ,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ. 300 లకే జనసేన సభ్యత్వం

: పోలవరంలో మహిళా నేత సిగిలి సీత వినూత్న చొరవ



**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పోలవరం మండలంలో ఉత్సాహంగా సాగుతోంది. ఈ క్రమంలో సామాన్యులకు అండగా నిలిచేందుకు జనసేన మహిళా నాయకురాలు సిగిలి సీత ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ సభ్యత్వం పొందే మొదటి 100 మందికి తమ వంతు సహాయంగా తక్కువ ధరకే సభ్యత్వాన్ని అందిస్తున్నట్లు ఆమె ప్రకటించారు.

**తగ్గిన ధర.. పెరిగిన భరోసా! :**?గతంలో పార్టీ సభ్యత్వ రుసుము రూ. 500 ఉండగా, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రస్తుతం అది రూ. 400 కు తగ్గించబడింది. అయితే, పోలవరం మండల జనసేన అధ్యక్షుడు గునపర్తి చిన్ని, ఉపాధ్యక్షుడు తెలగంశెట్టి రాంప్రసాద్ ల సూచనల మేరకు, సిగిలి సీత తన వ్యక్తిగత సహకారంతో మరో రూ. 100 తగ్గిస్తూ.. కేవలం రూ. 300 లకే సభ్యత్వ నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు.

**సభ్యత్వం పొందితే లభించే బీమా సౌకర్యాలు:** ?జనసేన సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే పార్టీ అండగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

**బీమా వివరాలు ఇలా ఉన్నాయి:** ఎమరణం లేదా పూర్తి వైకల్యం: ప్రమాదవశాత్తు మరణించినా లేదా పూర్తి వైకల్యం సంభవించినా రూ. 5 లక్షల బీమా.

**తీవ్ర గాయాలు:** రెండు కళ్ళు, రెండు కాళ్లు లేదా రెండు చేతులు కోల్పోయిన పరిస్థితిలో రూ. 5 లక్షల భరోసా.

**పాక్షిక వైకల్యం:** ఒక కన్ను లేదా ఒక కాలు లేదా ఒక చేయి కోల్పోతే రూ. 2.5 లక్షల వరకు బీమా లభిస్తుంది.

**కార్యకర్తల భవిష్యత్తుకు భరోసా :**ఈ సందర్భంగా సిగిలి సీత మాట్లాడుతూ.. ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా జనసేన పార్టీ తన కార్యకర్తల భవిష్యత్తుకు మరియు కుటుంబాలకు బీమా ద్వారా కొండంత అండగా నిలుస్తోందని అన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని పోలవరం మండల ప్రజలు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# విజ్ఞాన వారోత్సవాల జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనండి

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం పిలుపు



**రాయచోటి మార్చి 05 ప్రజా జ్యోతి :** రాయచోటి మండల కేంద్రంలోని డైట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విజ్ఞాన వారోత్సవాల జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 28 నుండి మార్చి 6వ తేదీ వరకు విజ్ఞాన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని 3 నుండి 5 తరగతుల విద్యార్థులు జూనియర్స్ విభాగంలోనూ, 6 నుండి 8వ తరగతి విద్యార్థులు సీనియర్స్ విభాగంలోనూ, అన్ని కేటగిరీలకు సంబంధించిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ విభాగంలోనూ పోటీలలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. "భారతదేశపు అభివృద్ధిలో శాస్త్ర రంగంలో మహిళల పాత్ర" అను ఇతివృత్తం ఆధారంగా పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్, సైంటిస్ట్ డ్రెస్ ప్రదర్శన, సెమినార్ అను అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలు పాఠశాల స్థాయిలోనూ మరియు మండల స్థాయిలోనూ ఇప్పటికే పూర్తి చేశామని అన్నారు. గతంలో 30 మండలాలతో కూడిన అన్నమయ్య జిల్లా లోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ పోటీలకు అర్హులని ఆయన సూచించారు. మండల స్థాయి విజేతలంతా శుక్రవారం నిర్వహించనున్న జిల్లా స్థాయి పోటీలలో తప్పనిసరిగా పాల్గొనాలన్నారు.

# మహిళా సాధికారతపై విద్యార్థినులకు స్ఫూర్తినిచ్చిన పోలీసుల చిత్ర ప్రదర్శనలు

**బాపట్ల మార్చి 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా బాపట్ల జిల్లా పోలీస్ శాఖ వినూత్న అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. విద్యార్థినుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించే లక్ష్యంతో మహిళా సాధికారతను ప్రతిబింబించే చిత్రాలను జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో గురువారం ప్రదర్శించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసులు నేరుగా విద్యాసంస్థలకు వెళ్లి చిత్ర ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. మహిళలు సమాజంలో సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లు, వారి పోరాట పటిమను చిత్రాల రూపంలో విద్యార్థినులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో చర్చలు జరిపి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా మహిళలకు సంబంధించిన చట్టాలు, అత్యవసర సేవల వినియోగం, మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ ఉపయోగం గురించి అవగాహన కల్పించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు, వాటిని ఉపయోగించాల్సిన సందర్భాలపై కూడా విద్యార్థినులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. నేటి తరం విద్యార్థినులు భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని, చదువుతో పాటు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే నైపుణ్యం ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆయన సూచించారు. చరిత్రలో గొప్ప విజయాలు సాధించిన మహిళల నుంచి నేటి కాలంలో అంతరిక్షం, క్రీడలు, సాంకేతిక, రక్షణ రంగాల్లో రాణిస్తున్న మహిళల వరకు అందరి విజయాలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థినుల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఎవరైనా వేధింపులకు గురైతే మౌనంగా ఉండకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో మహిళల భద్రత కోసం ఐదు ప్రత్యేక శక్తి బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా తక్షణమే పోలీసు సహాయం పొందవచ్చని వివరించారు. బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థినులు, అధ్యాపకులు మంచి స్పందన వ్యక్తం చేశారు. పోలీసు శాఖ చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థినుల్లో స్ఫూర్తి నింపిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## మై టిడిపి యాప్ సమాచారం ప్రజల కు వివరిస్తున్న




**ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి :** రామాపురం మండలం నీలకంఠ రావు పేట గ్రామం లో గ్రామ నాయకుల సహకారంతో ప్రభుత్వ అధికారిక యాప్‌ను ప్రజల్లో విస్తృతంగా డౌన్లోడ్ చేయించి, యాప్‌లో ఉన్న సేవలు మరియు ప్రయోజనాల గురించి సమగ్రంగా వివరించడం జరిగింది. యాప్ ద్వారా అందుబాటులో ఉన్న పథకాలు, సేవలు, ఫిర్యాదు వ్యవస్థ, తాజా సమాచారం వంటి అంశాలను ప్రతి ఒక్కరికి వివరించాము. డౌన్లోడ్ చేసుకున్న వారు యాప్ ఉపయోగకరతను గుర్తించి సంతోషం వ్యక్తం చేశారు. ఇంటింటికీ వెళ్లి , పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు నాయకత్వం దిశగా చేపట్టిన చర్యలను ప్రజలకు వివరిస్తున్న ఐ టిడిపిని యోజకవర్గఅధ్యక్షుడునాగభూషణ్ రెడ్డి మరియునీలకంఠరావుపేట గ్రామ నాయకులు,మా భాష , పెంచల్ రెడ్డి ,నియాజ్ ,ఆయుబ్ ఖాన్, ఫారుక్ వల్లి , మరియు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జగనన్న కాలనీలో చెట్ల అక్రమ నరికివేత

-- కలెక్టర్‌కు ఫిర్యాదు



**బాపట్ల మార్చి 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల మండలం కొండుబోట్లవారిపాలెం గ్రామంలోని జగనన్న కాలనీలో చెట్లను అక్రమంగా నరికి తరలిస్తున్నారనే ఆరోపణలపై గ్రామస్తులు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌ను ఆశ్రయించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎంపీపీ చిన్నపోతుల హరి, వైసీపీ మండల కన్వీనర్ కొండల్ రెడ్డి తో కలిసి గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 866/2దీలో సుమారు 9 ఎకరాల విస్తీర్ణంలో గత ప్రభుత్వ కాలంలో 295 మంది పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించినట్లు వారు తెలిపారు. అయితే ఇంకా నిర్మాణం ప్రారంభం కాని స్థలాల్లో పెరిగిన చెట్లను కొందరు వ్యక్తులు అనుమతి లేకుండా నరికి తరలిస్తూ అక్రమంగా అమ్ముకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వినోద్ కుమార్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం లింగాలకుంట క్రాస్ వద్ద గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది.టైరు పేలి ఆటో బోల్తా పడడం తో ఆటోలో ఉన్న పదిమందికి తీవ్ర గాయాలు అయ్యాయి.కడపకు వెళ్తూ ప్రమాదాన్ని గుర్తించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి తన వాహనంలో క్షతగాత్రులను హుటాహుటిన బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మరో ఆటోలో మిగిలిన క్షతగాత్రులను కూడా సకాలంలో సూర్యనారాయణ రెడ్డి బృందం ఆసుపత్రి కి చేర్చారు.మెరుగైన వైద్యం అందించాలని బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి సూచించారు.

# అంకాలమ్మ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (ప్రజా జ్యోతి) :** బద్వేలు నియోజకవర్గం బి.కోడూరు మండలం మున్నెల్లి గ్రామం నందు వెలసిన శ్రీ మహంకాళీ (అంకాళమ్మ) అమ్మవారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఘనంగా నిర్వహించబడగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం డిసిసి బ్యాంక్ చైర్మన్ మాట్లాడుతూ అమ్మవారి కటాక్షం ప్రజలందరిపై ఉండాలని శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్య భవన్ నిర్మాణానికి స్థలం పరిశీలించిన - జిల్లా కలెక్టర్



**బాపట్ల మార్చి 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణంలో విద్యాశాఖ కార్యాలయాల సముదాయం ఏర్పాటుకు ప్రతిపాదించిన విద్య భవన్ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ గురువారం స్థలాన్ని పరిశీలించారు. పట్టణంలోని ఉప్పరపాలెం రైల్వే గేట్ సమీపంలో ఉన్న ఉర్దూ ఉప తనిఖీ అధికారి కార్యాలయం ప్రాంగణంలోని ప్రభుత్వ భూమిని ఆయన సందర్శించారు.సుమారు 49 సెంట్ల విస్తీర్ణంలో విద్య భవన్ నిర్మాణాన్ని చేపట్టేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖకు చెందిన అన్ని విభాగాల కార్యాలయాలను ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రణాళికను తక్షణమే సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సింగ్‌కు సూచించారు. అనంతరం సమీపంలో ఉన్న ఆర్‌డబ్ల్యూఎస్ వాటర్ టెస్టింగ్ ల్యాబ్‌ను కూడా కలెక్టర్ పరిశీలించారు. ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షలు, పనితీరును గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ సింగ్, తహసీల్దార్ షేక్ సలీమా తదితరులు పాల్గొన్నారు.మీకు కావాలంటే ఇదే వార్తను హంస వాయిస్ స్టైల్‌లో ఇంకా కొంచెం క్లుప్తంగా కూడా తయారు చేసి ఇవ్వగలను.

## లగ్నపత్రిక మహోత్సవానికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల మార్చి 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణంలోని వి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన తటవర్తి సుబ్రహ్మణ్యం గుప్త (చిన్న) కుమారుడి లగ్నపత్రిక మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు.కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ వేడుకకు పలువురు ప్రముఖులు, స్థానిక నాయకులు, స్నేహితులు, బంధువులు హాజరై తటవర్తి కుటుంబ సభ్యులను అభినందించారు. కార్యక్రమం అనంతరం అతిథులకు ప్రత్యేక విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు

## తొర్రూరు కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాట

**పాలకుర్తి :** నియోజకవర్గంలో కాంగ్రెస్ లో వర్గపోరు మరోసారి బయటపడింది. కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఉన్నారని తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ నుండి పోటీ చేసి ఓడిపోయిన కౌన్సిలర్ అభ్యర్థుల సంచలన వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్లుగా పోటీ చేసిన అభ్యర్థులు పొనుగోటి సోమేశ్వర్ రావు, పంజా కల్పన, జలగం శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల వల్లే మేము ఓడిపోయాం. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాకిరాల హరిప్రసాద్, కిశోర్ రెడ్డిలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపిటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాలి అంటే కోవర్టులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కోవర్టులంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ను బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. వారి సస్పెన్షన్ వరకు పోరాటం ఆపమని హెచ్చరించారు.

## గోదావరి పుష్కరాల కోసం కమిటీ

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు.కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది.2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు.పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## మహిళల భద్రత కోసం షీ టీమ్స్

## జిల్లా ఇన్‌చార్జి ఉషారాణి

**తాండూర్ :** మహిళల భద్రత కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నాయని మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్సై ఉషారాణి అన్నారు. మండలంలోని రేచిని జడ్పీహెచ్ఎస్ లో విద్యార్థులకు డ్రగ్స్, షీ టీమ్ మీద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళా చట్టాలు, డ్రగ్స్ వలన కలిగే అనర్ధాలు, షీ టీమ్ ప్రాముఖ్యత , మానవ అక్రమ రవాణా, పోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టీజింగ్, టీ సేఫ్ అప్లికేషన్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి వివరించారు. ఎవరైనా మహిళలను వేధించినా, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడినా ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 , రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ కానిస్టేబుల్స్ శ్రవణ్, జ్యోతి, పాఠశాల హెడ్ మాస్టర్ ప్రదీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిస్టరీగా గుండెపోటు మరణం..

## 12 రోజుల తర్వాత పూడ్చిన

## శవానికి పోస్టుమార్టం

**ఓదెల :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో కనికి రెడ్డి బాబు(61) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. అయితే కనికిరెడ్డి బాబు మృతిపై కుటుంబ సభ్యులకు అనుమానాలు రావడంతో పూడ్చిపెట్టిన శవాన్ని 12 రోజుల తర్వాత బయటకు తీసి గురువారం పోస్టుమార్టం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి అయిన బాబు తన వ్యవసాయ పొలంలో పశువులకు గడ్డి కోయడానికి వెళ్లాడు. అయితే బాబు అక్కడ మృతి చెంది ఉండడాన్ని గమనించిన పరిసర పొలం రైతు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా బాబు గుండెపోటుతో మరణించినట్లు మొదటగా భావించారు. అయితే బాబు శరీరంపై ఒకటి, రెండు చోట్ల గాయాలు కల్పించినట్లు కుటుంబ సభ్యులు ఆలస్యంగా గమనించారు. ఆ అనుమానం మూడు రోజుల తర్వాత మరింత బలపడడంతో బాబు మృతిలో ఏదో మిస్టరీ ఉందని, పూడ్చివేసిన శవానికి పోస్టుమార్టం జరిపించాలని పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు గురువారం పూడ్చిపెట్టిన శవాన్ని బయటకు తీయించి డాక్టర్లతో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ గౌడ్, ఓదెల తహసిల్దార్ ధీరజ్ కుమార్ గౌడ్, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా ఓదెలలో పూడ్చిన శవానికి పోస్టుమార్టం నిర్వహించిన విషయం కలకలం రేపుతోంది. బాబు మృతి గుండెపోటేనా..? లేక ఎవరైనా హత్య చేశారా.. ? అనే విషయమై గ్రామస్తుల్లో చర్చ జరుగుతుంది. పోస్టుమార్టం నివేదికపై కుటుంబ సభ్యులు, గ్రామస్తుల్లో ఉత్కంఠ నెలకొంది.

# ఆధ్యాత్మిక సౌరభాలు వెల్లివిరిసే మాసం రంజాన్

### వీరబల్లె మండలం ఓది వీడులో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆకేపాటి అమరనాధ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి



**వీరబల్లి మార్చి 05 ప్రజా జ్యోతి :** ఆధ్యాత్మిక సౌరభాలు వెల్లివిరిసే మాసం రంజాన్ అని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాధ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. వీరబల్లె మండలం ఓదివీడులో వైసీపీ నాయకులు మహబూబ్ బాషా పర్యవేక్షణలో అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా ప్రెసిడెంట్ నరేష్ స్వామి మిత్రుడు వీరబల్లి మండల యూత్ ప్రెసిడెంట్ షేక్ షాహీర్ బాషా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు మరియు మహిళలు,పేదలుకు బట్టల పంపిణీ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలసి వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమరనాధ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయచోటి మాజీ శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్భంగా అమరనాధ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసంలో దైవ చింతనతో పాటు నియమబద్ద జీవితం గడపడం వల్ల క్రమశిక్షణ, సానుభూతి, ఓర్పు, సేవాభావం వంటి సద్గుణాలు అలవడుతాయని, ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కొనే ఆత్మ స్థైర్యం పెంపొందుతుం దన్నారు. పేదవాడి ఆకలి విలువ తెలుసుకోవడమే రోజా ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వీరబల్లె ఎంపిపి రాజేంద్ర నాధ రెడ్డి, వీరబల్లి మండల సీనియర్ నాయకులు గాలివీటి. ధర్మారెడ్డి ,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షబ్బీర్, పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలివీటి. వీరనాగిరెడ్డి , యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలివీటి. వివేకానంద రెడ్డి ,వీరబల్లి మండల మైనారిటీ ప్రెసిడెంట్ అన్సర్ బాష,బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, సర్పంచులు తాటి గుట్ల. నాగిరెడ్డి, గోపినాద్ రెడ్డి, శివరాం, అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా ప్రెసిడెంట్ నరేష్ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిగుట్ల. అమర నాధ్ రెడ్డి,మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ కుళాయి రెడ్డి,స్టేట్ బీసీ సెల్ నాగభూషణం, ఎంపిటిసి రామచంద్రా రెడ్డి, కౌన్సిలర్లు కసిరెడ్డి వెంకట నం సింహారెడ్డి, సుగవాసి శ్యామ్, నాయకులు ఖలీళ్, సాలి వాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర,సురేష్ రెడ్డి ,రాజం పేట నియోజకవర్గ పబ్లిసిటీ వింగ్ ప్రెసిడెంట్ మాదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,వీరబల్లి మండలం పార్టీ అధ్యక్షులు మణిరాజు, వీరబల్లి మండల పరిశీలకులు మానేం సంతోష్ రెడ్డి,జయరామిరెడ్డి,మురళి రెడ్డి, తాటిగుట్ల. విశ్వనాధ్ రెడ్డి,బివి రమణ,సురేంద్ర,గౌసపీర్, రాచన్న, జమురుత్, మౌలాలి, మహ మ్మద్,ఈశ్వరయ్య,చాన్ బాషా, అసిఫ్, షఫీ,సుబ్బయ్య నాయు డు,రాసులు, అబ్బాస్, సుబ్బ రామరాజు, రామ కృష్ణరెడ్డి, హరినా దరెడ్డి,సురేష్ కుమార్ రెడ్డి, మాబు,చాన్ బాషా,మసూద్, వహిద్, మేస్త్రి బాషా, అహ్మద్,జావిద్, సిద్దారెడ్డి,అలీబాషా, దర్బార్,నాసిర్,షఫీల్లా, కృష్ణంరాజు, రెడ్డిబాషా, గంగాధర్, ఈశ్వరయ్య,చక్రి, చిన్నారెడ్డెప్ప రెడ్డి మరియు పలువురు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# మహిళను బ్యాంక్ నుంచి బయటకు నెట్టివేత...

### పామిడి యూనియన్ బ్యాంక్ మేనేజర్ పైఆరోపణలు





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** లోన్ డబ్బు తీసుకోవడానికి వెళ్లిన మహిళకు అవమానం... ఆధార్ సేవల పేరుతో అధిక వసూళ్లపై ఖాతాదారుల ఆగ్రహంఅనారోగ్యంతో బాధపడుతున్న భర్తకు చికిత్స చేయించేందుకు డబ్బు అవసరమైన ఓ మహిళకు పామిడి పట్టణంలోని యూనియన్ బ్యాంక్‌లో అవమానకరమైన అనుభవం ఎదురైన సంఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.పామిడి పట్టణానికి చెందిన రజిని అనే మహిళ తన భర్త ఆరోగ్యం బాగాలేక ఆస్పత్రిలో చూపించాల్సిన పరిస్థితి రావడంతో అత్యవసరంగా డబ్బు సమకూర్చుకోవడానికి కీర్తన గోల్డ్ సంస్థలో బంగారం తాకట్టు పెట్టి లోన్ తీసుకుంది. ఆ లోన్‌కు సంబంధించిన మొత్తం ఆమె పేరుతో ఉన్న యూనియన్ బ్యాంక్ ఖాతాలో జమ చేయబడింది.తన ఖాతాలో జమ అయిన డబ్బును తీసుకోవడానికి రజిని యూనియన్ బ్యాంక్ పామిడి శాఖకు వెళ్లి పాస్‌బుక్‌తో పాటు విత్‌డ్రా ఫారం నింపి టోకెన్ తీసుకుంది. కొంతసేపు వేచి ఉన్న తర్వాత డబ్బు ఇచ్చే సమయం రాగానే బ్యాంక్ సిబ్బంది "మీ అకౌంట్ సీజ్ అయింది... డబ్బు ఇవ్వలేము" అంటూ చెప్పినట్లు సమాచారం.తన భర్తను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉందని, తన డబ్బు ఎందుకు ఇవ్వడం లేదని రజిని బ్యాంక్ మేనేజర్‌ను ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా ఆమెతో అనుచితంగా ప్రవర్తించినట్లు బాధితురాలు ఆరోపించింది. అంతేకాక మహిళ అని కూడా చూడకుండా సెక్యూరిటీ సిబ్బందిని పిలిపించి బ్యాంక్ బయటకు పంపించారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.ఈ ఘటనతో అక్కడ ఉన్న ఖాతాదారులు కూడా ఆశ్చర్యానికి గురయ్యారు. అత్యవసర పరిస్థితిలో వచ్చిన మహిళతో ఈ విధంగా ప్రవర్తించడం సరైంది కాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా పామిడి యూనియన్ బ్యాంక్‌లో ఇలాంటి సంఘటనలు గతంలో కూడా జరిగాయని స్థానిక ఖాతాదారులు చెబుతున్నారు. బ్యాంక్ మేనేజర్ వ్యవహారశైలి కారణంగా ఖాతాదారులు తరచూ ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.అలాగే బ్యాంక్ లోపల ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి, అక్కడ ఆధార్ సేవలు అందిస్తున్న వ్యక్తిని అడ్డుగా పెట్టుకొని ప్రతి ఆధార్ సేవకు రూ.150 వరకు వసూలు చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. సాధారణంగా ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో లభించే సేవలకు అధిక మొత్తాలు వసూలు చేయడం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని వారు అంటున్నారు.మహిళకు అండగా దళిత సంఘం నాయకుడు ప్రచండరాజుఈ ఘటనపై దళిత సంఘం నాయకుడు ప్రచండరాజు స్పందిస్తూ బ్యాంక్ మేనేజర్ వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించారు. మహిళల పట్ల కనీస గౌరవం లేకుండా ప్రవర్తించడం చాలా బాధాకరమని, ఇటువంటి ఘటనలు సమాజంలో ఆందోళన కలిగిస్తాయని అన్నారు.అత్యవసర పరిస్థితిలో సహాయం కోసం వచ్చిన మహిళను అవమానించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొంటూ, బాధితురాలికి న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బ్యాంక్‌లో జరుగుతున్న అక్రమాలు, ఖాతాదారులపై జరుగుతున్న అన్యాయాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఖాతాదారులకు సేవలు అందించాల్సిన బ్యాంక్ అధికారులు ప్రజలను అవమానించే విధంగా ప్రవర్తిస్తే అది సహించబోమని హెచ్చరిస్తూ, అవసరమైతే దళిత సంఘం తరఫున ఉద్యమానికి కూడా దిగుతామని ప్రచండరాజు స్పష్టం చేశారు.

**బ్యాంక్ వ్యవహారాలపై విచారణ చేయాలి :** బ్యాంక్‌లో జరుగుతున్న ఈ వ్యవహారాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు మరియు ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు.

# బల్దియాలో సమస్యల తిష్ట..

# ఎక్కడి సమస్యలు అక్కడే

**నిర్మల్ :** నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. పట్టణంలోని 42 వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించకపో వడంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్మల్ మున్సిపాలిటీ ఏర్పాటైనప్పటి నుంచి శివారు వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగకపోగా బల్దియా పాలన తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏటా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు లాంటి మౌలిక వసతులు లేకపోవడంతో మురుగునీటి కుంటల మధ్య జీవనం సాగించాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. జౌళినాల పరిసర కాలనీల్లో పూడికతీత చేపట్టకపోవడంతో వర్షాకాలంలో మురుగు నీరు ఇండ్లలోకి చేరుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేసి పట్టణాన్ని ప్రగతి పథంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. నూతన పాలక వర్గంలోనైనా పట్టణ అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో వేచి చూడాలి.



**వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలు**

నిర్మల్‌లో మొత్తం 42 వార్డులు ఉండగా వాటిలో దాదాపు 30కి పైగా మురుగు వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో కాలనీలు మౌలిక సదుపాయాలకు దూరంగా ఉన్నాయి. పాత వార్డుల్లో ఉన్న సీసీ రోడ్లు, మురుగు కాలువలు అనేక ఏళ్ల క్రితం నిర్మించబడినవిగా ఉండటంతో మరమ్మతులు చేయాల్సి ఉంది. శివారు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ దిగువ ప్రాంతాల్లో నీటి కుంటలను తలపిస్తోంది. దీంతో దోమలు, పందులు విస్తరిస్తూ వ్యాధుల భయం నెలకొంది.

**నూతన పాలకవర్గంపై ఆశలు**

నిర్మల్ మున్సిపాల్టీలో దాదాపు లక్షా ఇరవై వేల జనాభా, దాదాపు 30 వేల నివాస సముదాయాలు ఉన్నాయి. శాంతినగర్ జర్నలిస్ట్ కాలనీ, సోఫినగర్, విశ్వనాథ్‌పేట్, గాజుల్‌పేట్, రాంనగర్, గొల్లపేట్, మహాలక్ష్మీ వాడ, డబుల్‌బెడ్రూం ఇండ్లలో మౌలిక సదుపాయాలు లేవు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిర్మల్ మున్సిపాలిటీకి రూ.15 కోట్ల నిధులు విడుదల చేశారు. ఈ నిధులను ప్రధానంగా శివారు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి వినియోగించి పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని నూతన పాలకవర్గాన్ని ప్రజలు కోరుతున్నారు.



# గ్లింప్స్‌తోనే భయపెట్టిన నాగచైతన్య

'అతీంద్రియ శక్తి మేల్కోన్నప్పుడు..సృష్టి ధర్మం తప్పినప్పుడు..విధి ఒక వృషకర్మను ఎంచుకుంటుంది' అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో 'వృషకర్మ' గ్లింప్స్ రిలీజ్ అయింది. 'విరూపాక్ష'ఫేం కార్తిక్ దండు దర్శకత్వంలో నాగచైతన్య హీరోగా నటించిన తాజా చిత్రం 'వృషకర్మ'. ఇందులో చైతూకి జోడీగా మీనాక్షి చౌదరి నటిస్తోంది. జయరామ్, స్పర్ష్ శ్రీవాస్తవ, సత్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా రిలీజ్ అయిన ఈ మూవీ గ్లింప్స్‌లో నాగ చైతన్య లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. గత చిత్రాలతో పోలిస్తే ఆయన బాడీ లాంగ్వేజ్ గ్రేడ్ చాలా కొత్తగా ఉంది. గ్లింప్స్‌తోనే భయపెట్టేశారు. అజనీష్ లోక్‌నాథ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ గ్లింప్స్‌కు ప్రాణం పోసింది. బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ , సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# శివాజీ కొత్త సినిమాకి సూపర్ ఆఫర్

టాలీవుడ్ ఇండస్ట్రీలో హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న వారిలో శివాజీ, లయ కూడా ఉంటారు. వీరిద్దరూ చాలా సంవత్సరాల తర్వాత సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని అనే చిత్రంలో కలిసి నటించారు.సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై శివాజీ నిర్మించాడు. ఈ సినిమాని మొదట ఈటీవీ విన్ ఓటీటీలో నేరుగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు సంబంధించిన విడుదల తేదీని కూడా అనౌన్స్ చేశారు. ఆ తర్వాత సడన్గా ఈ చిత్రాన్ని ఓటీటీలో కాకుండా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే ఈ మూవీని మార్చి 6వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. గత కొంతకాలంగా చిన్న సినిమాలకు టికెట్ రేట్లను తగ్గిస్తూ వస్తున్న విషయం మనకు తెలిసిందే. దానితో కంటెంట్ బాగున్న చిన్న సినిమాలకు మంచి కలెక్షన్లు వస్తున్నాయి. ఇక సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని మూవీ బృందం కేవలం టికెట్ రేట్లను తగ్గించడం మాత్రమే కాకుండా మరో సూపర్ సాలిడ్ ఆఫర్ను కూడా అనౌన్స్ చేసింది. తాజాగా ఈ మూవీ యూనిట్ సింగల్ స్క్రీన్ ఉన్న థియేటర్లలో నలుగురు కలిసి టికెట్ తీసుకున్నట్లయితే 499 రూపాయలకే నాలుగు టికెట్లు మరియు ఒక పాప్‌కార్న్ ఇస్తామని, అదే మల్టీప్లెక్స్ థియేటర్లలో నలుగురికి పాప్‌కార్న్ తో కలిపి టికెట్ ధర కేవలం 699 రూపాయలే అని ప్రకటించారు. మరి ఈ ఆఫర్ ఈ సినిమా కలెక్షన్లపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో చూడాలి.



# మీ చెల్లెలు షాట్ స్కట్ వేసుకుంటే రేప్ చేయాలని మీకు అనిపిస్తుందా

నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వరలక్ష్మి శరత్‌కుమార్ ఇప్పుడు డైరెక్షన్‌లోకి అడుగు పెట్టింది. ఆమె స్వీయ దర్శకత్వంలో ప్రియమణి, ప్రకాష్ రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సరస్వతి'.మార్చి 6న ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉండటంతో.. ప్రమోషన్స్‌లో జోరు పెంచిన చిత్ర బృందం వరుస ఇంటర్వ్యూస్ ఇస్తున్నారు. ఇందులో భాగంగానే రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వరలక్ష్మి శరత్ కుమార్ మహిళల డ్రెస్సింగ్‌పై షాకింగ్ కామెంట్స్ చేసింది. మహిళలు వేసుకునే బట్టల కారణంగానే చాలా తప్పులు జరుగుతున్నాయని కొంతమంది మెన్స్ అభిప్రాయపడుతున్నారు.. దీనిపై మీరు ఏమంటారు అని యాంకర్ ప్రశ్నించగా.. 'మీకు ఒక చెల్లి ఉంది. ఆ చెల్లి ఒక షాట్ స్కట్ వేసుకుని వెళ్తుంది.. తనని రేప్ చేయాలని మీకు అనిపిస్తుందా? అనిపించదు కదా. ఇప్పుడు మగాళ్లు కూడా ఒక జీన్ ప్యాంట్ ఎంత ఒనీలి ఉంటుంది అంటే బెండ్ చేస్తే మొత్తం తెలుస్తుంది. అలాఅని నేను పోయి వాడిని జంప్ చేసి ఇలా చెయ్, అలా చెయ్ అని చెప్పను కదా.. ఇప్పుడు ఇన్నర్ వేర్ అనేది అందరూ ఉపయోగిస్తారు. మీరు కూడా చెడ్డీలు వేసుకుంటారు. మీది అందరికి కనిపిస్తది పర్వాలేదు. కానీ ఒక ఉమెన్ ది బ్రా స్ట్రాప్ బయటకు కనిపిస్తే చాలు గోల గోల చేస్తారు. లైఫ్ మొత్తం పోయింది అన్నట్లు చేస్తారు. ఏం ఉంది అందులో ఒక ఇన్నర్ వేర్ అంతే కదా. ఊరికే జడ్జ్ చేస్తారు ఎందుకు.. వాళ్ల బాడీ వాళ్ల ఇష్టం కదా. ఇప్పుడు మీ అమ్మతో, చెల్లితో మీకు అలాంటి ఫీల్ లేనప్పుడు బయట అమ్మాయి దగ్గర ఎందుకు ఆ ఫీల్ వస్తుంది' అంటూ ఫైర్ అయింది. ప్రజెంట్ ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సంచనలంగా మారాయి.



# మరో ఓటీటీకి 'లాల్ సలామ్' .. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

తమిళ హీరో రజనీకాంత్ ప్రత్యేక పాత్రలో నటించిన చిత్రం 'లాల్ సలామ్'.. 2024 విడుదలైన ఈ మూవీ ఇప్పటికే సన్ నెక్స్ట్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే, తాజాగా హిందీ వర్షన్ ఓటీటీలోకి వచ్చేసింది.రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో విష్ణు విశాల్, విక్రాంత్ సంతోష్ ప్రధాన పాత్రల్లో నటించిగా రజనీకాంత్ అతిథి పాత్రలో కనిపించారు. 'లాల్ సలామ్' మూవీ సన్ నెక్స్ట్(రాబఅ చీశు)లో తెలుగు, తమిళ్ వర్షన్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. హిందీ వర్షన్ జియోహాట్‌స్టార్‌లో అందుబాటులో ఉంది. ఈ క్రమంలో తాజాగా హిందీ వర్షన్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియోలో కూడా స్ట్రీమింగ్ అవుతుంది. కానీ, ఈ మూవీని చూడాలంటే అదనంగా రెంట్ చెల్లించాల్సి ఉందని పేర్కొనడం విశేషం. ఇప్పటికే ఒక ఓటీటీలో ఉచితంగా చూసే అవకాశం ఉన్న ఈ మూవీకి అదనంగా రెంట్ చెల్లించేలా షరతు పెట్టడం కాస్త ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సుమారు రూ. 90 కోట్ల బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కేవలం రూ. 52 కోట్లు మాత్రమే రాబట్టి భారీ డిజాస్టర్‌గా మిగిలిపోయింది. 'లాల్ సలామ్' కథ మొత్తం 1990ల కాలం బ్యాక్‌డ్రాప్‌తో నడుస్తోంది. మొయిదీన్ భాయ్ (రజనీకాంత్) కుమారుడు సంషి (విక్రాంత్), గురు (విష్ణు విశాల్) స్నేహితులు. షంషుద్దీన్ (విక్రాంత్)ను క్రికెటర్‌ను చేయాలన్నది తండ్రి కల. అనుకున్నట్లు గానే సంషి రాష్ట్ర రంజీ జట్టుకు ఆడటానికి ఎంపికవుతాడు. ఈ క్రమంలో ఆ ఊళ్లో త్రీస్టార్ – ఎంసీసీ టీమ్స్ మధ్య జరిగే క్రికెట్ ఆటతో రెండు మతాల మధ్య గొడవ మొదలౌతుంది. ఆ గొడవలోనే షంషుద్దీన్ చేతిని నరికేస్తాడు గురు అలియాస్ గురునాథం (విష్ణు విశాల్).. దాడి చేసిన గురు కూడా మొయిదీన్ భాయ్‌కి ప్రాణ స్నేహితుడు అయిన (ఫిలిప్ లివింగ్‌స్టోన్) కుమారుడు కావడం విశేషం. హిందూ ముస్లింలు ఐకమత్యంగా ఉండే ఆ ఊరిలో క్రికెట్ వల్ల మత కల్లోలంగా మారుతుంది. ముంబైలో వ్యాపారావేత్తగా రాణిస్తున్న మొయిద్దీన్ అ గ్రామానికి తిరిగొస్తాడు. కుమారుడి చేయి నరికిన స్నేహితుడి కుటుంబాన్ని మొయిదీన్ ఏం చేస్తాడు..? క్రికెట్‌లో గొడవలకు కారణం ఏంటి..? సంషి, గురు ప్రాణ స్నేహితుల మధ్య చిచ్చు ఎలా మొదలైంది..? తన కొడుకు చేయి నరికిన గురును మొయిద్దీన్ ఏం చేశాడు..? అనేది తెలియాలంటే జూన్ 6న సన్ నెక్స్ట్‌లో లాల్ సలామ్ చూడాల్సిందే.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,